**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:355 | బుధవారం సెప్టెంబర్ 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## భారత వైమానిక దళంలో చరిత్ర సృష్టించిన శక్తి శర్మ



- వాయుసేనలో శక్తి శర్మ చరిత్ర
- ఎయిర్ వైస్ మార్షల్‌గా తొలి మహిళ
- వైద్యేతర విభాగంలో అరుదైన ఘనత
- ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో కొత్త బాధ్యతలు
- అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా నియామకం

2లో

## జిల్లా కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేసిన గవర్నర్




- ఐఆర్‌సీఎస్ వార్షిక సమావేశానికి గవర్నర్ హాజరు
- 7 జిల్లాల కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులు
- మానవతా సేవలకు కలెక్టర్లకు అభినందనలు
- రూ.8.50 కోట్లతో 'మీ ఇంటికి మీ డాక్టర్'

2లో





# రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

### ప్రజల సలహాలు, సూచనలు ఇవ్వాలి -- సీఎం

- పేదలను నిలబెట్టేదే అసలైన సంక్షేమం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- దీపం పథకంలో 3 ఉచిత సిలిండర్లు
- రాష్ట్రంలో పలు సంస్కరణలకు శ్రీకారం
- వైకాపా పాలనలో రాష్ట్రానికి భారీ నష్టం
- కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిన పెడుతోంది
- త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థ
- వడ్డెరలకు మైనింగ్ లీజులు
- గౌడ్‌లకు మద్యం షాపుల కేటాయింపు
- దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం

మొగల్తూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు.

“ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం.

పేజి 2లో u

## 'అక్షర ఆంధ్ర'తో సత్ఫలితాలు: మంత్రి నారా లోకేశ్

- 'అక్షర ఆంధ్ర'కు సత్ఫలితాలు
- వచ్చే సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం
- అక్షరాస్యత 72.6% నుంచి 82.1%కి పెరుగుదల
- 25 లక్షల మంది అక్షరాస్యులుగా మారారు
- 11 శాఖల సమన్వయంతో కార్యాచరణ
- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో

2లో



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పు ఇచ్చారు. దీనిపై రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఆ పిటిషన్‌పై నేడు విచారణ జరిగింది. హైడ్రా కమిషనర్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు.









# సంపాదకీయం

## హిమాలయ 'సునామీ'కి బాధ్యులెవరు?

నేపాల్‌ను విషాదసీమగా మార్చివేసిన మహా విపత్తు అది. హిమాలయ మంచుకొండల మీది హిమనీనదాలు కరిగిపోయాయి. నిటారుకొండలు తమ గర్వాన్ని వీడి కూలిపోయాయి. నదులు వరద జలాలతో పోటెత్తాయి. అనూహ్యమైన జలప్రళయమది. హిమాలయ ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తు అసాధారణమైనది. విపత్తు దృశ్యాలు భయానకమైనవి. దశాబ్దానికి పైగా అంతర్జాతీయ వాతావరణ విధానంపై కృషి చేస్తున్న నేపాలీ పౌరుడిగా నేను ఈ విపత్తుకు తీవ్రంగా కలత చెందాను. ఆవేదనకు మించిన ఆగ్రహం నన్ను కుదిపివేసింది. ఇటువంటి ప్రళయం విరుచుకుపడవచ్చని శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాలుగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాతావరణ కార్యాచరణలో జాప్యమే ఈ జల ప్రళయం, సందేహం లేదు. హరితగృహ వాయు ఉద్గారాలను తగ్గించి, భూ తాపాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఉన్న ప్రపంచ వాతావరణ కార్యాచరణ విషయంలో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఇటువంటి ప్రళయం జరిగేదేనా? ఆగస్టు 26న మంచు, నీరు, బండరాళ్లు, బురదతో కూడిన రాకాసివరద అశేష ప్రజలను కకావికలు చేసింది. లక్షలాది గృహాలను ధ్వంసం చేసింది, మార్కెట్లు, వంతెనలు, రోడ్లు రూపు లేకుండా పోయాయి. ఇటు నేపాల్‌లోను, అటు టిబెట్‌లోను విద్యుదుత్పాదన కేంద్రాలు కొట్టుకుపోయాయి. వందలాదిమంది మరణించగా, జాడలేకుండా పోయినవారు వేల సంఖ్యలో ఉన్నారు. అనూహ్య వేగంతో ఈ విధ్వంసం చోటుచేసుకున్నది. పర్వతాగ్రాలపై మొదలైన విపత్తు క్షణాల్లో దిగువ ప్రాంతాలకు వ్యాపించింది. ఈ విపత్తు ఒక వాస్తవాన్ని స్పష్టంగా ఎత్తిచూపింది: నేపాల్‌కు మరింత బలమైన ముందస్తు విపత్తు హెచ్చరిక వ్యవస్థలు, హిమనీనదాల, అస్థిర కొండవాలుల నిరంతర మెరుగైన పర్యవేక్షణ, నేపాల్, టిబెట్‌లో ఉమ్మడి జలవనరుల పరివాహక ప్రాంతాలు ఉన్నందున ఈ రెండు హిమాలయ ప్రాంతాల మధ్య సరిహద్దు సమాచార మార్పిడి, మరీ ముఖ్యంగా ప్రాకృతిక విపత్తుల సన్నద్ధతలో భారీ ఎత్తున నిధుల వినియోగం అత్యవసరం.

నేపాల్‌లో మెరుపు వరదలు ఒక మౌలిక వాస్తవాన్ని బహిర్గతం చేశాయి: సమస్య ముందస్తు హెచ్చరికల వ్యవస్థ లేకపోవడం కాదు; వాతావరణ సంక్షోభం సృష్టిస్తున్న ప్రమాదాలు ఊహింపదగిన విపత్తులకు భిన్నంగా ఉంటున్నాయి; ఫలితంగా హెచ్చరిక వ్యవస్థలు ఆ అనూహ్య అపాయాల సంభవాన్ని గ్రహించలేకపోతున్నాయి. హిమాలయ పర్వతాల పరివేష్టిత భోటేకోశి నదీ తీరస్థ ప్రాంతాలను ముంచివేసిన వరదే అందుకొక ఉదాహరణ. బురద, కొండరాళ్లతో ఆకస్మికంగా విరుచుకుపడిన ఆ వరద నది ఎగువ ప్రాంతంలోని హైడ్రాలాజికల్ కేంద్రాలను, నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టి హెచ్చరికలను జారీ చేయక ముందే ధ్వంసం చేసింది. క్రమంగా పెరిగే నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టేందుకు ఆ హెచ్చరిక వ్యవస్థను రూపొందించారు. అయితే ఆగస్టు 26న సంభవించిన రాకాసి వరద ఆ హెచ్చరిక వ్యవస్థను ముందుగానే సమూలంగా ధ్వంసం చేసింది. ఇదెలా జరిగింది? శాస్త్రవేత్తల ప్రాథమిక అంచనా ప్రకారం, ఒక భారీ హిమనీనదం కూలిపోవడం కారణంగా ఇది సంభవించింది. పర్వతాల పై భాగంలో జరిగిన ఈ సంఘటన దిగువ ప్రాంతాలలో హింసాత్మక వరదకు దారితీసింది. ఈ క్రమం తీరుతెన్నులను కచ్చితంగా నిర్ధారించేందుకు ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయి. అంతిమంగా శాస్త్రవేత్తల వివరణ ఏమైనప్పటికీ వేడెక్కిన పర్వత ప్రాంతాలలో ప్రమాదాలు ఎంత త్వరితంగా మహావిపత్తులుగా పరిణమిస్తాయనేదానికి ఈ సంఘటనే తిరుగులేని నిదర్శనం. స్పష్టంగా చెప్పాలంటే విపత్తును పసిగట్టడానికి ఉద్దేశించిన సాధనాలే దానివల్ల పనిచేయకుండా పోయాయి. ఈ వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. గతంలో సంభవించిన వరదలను బట్టి రూపొందించిన ముందస్తు హెచ్చరిక వ్యవస్థ భవిష్యత్తులో తీవ్రమైన విపత్తుల ముందు సరిపోనిదిగా మిగలవచ్చు. అంతమాత్రాన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు నిష్ప్రయోజనకరమని భావించనవసరం లేదు. అయితే వాటి పరిమితులను మనం గుర్తించాలి, అంగీకరించాలి.

వాతావరణ అనుసరణ (వాతావరణ మార్పు, దాని ప్రభావాలకు అనుగుణంగా నష్టాన్ని తగ్గించడానికి సర్దుబాటు చేసుకునే ప్రక్రియ)కూ పరిమితులున్నాయి. మౌలిక సదుపాయాలను పటిష్ఠపరచుకోవడం, విపత్తుల నెదుర్కొనే సంసిద్ధతను మెరుగుపరచుకోవడం, జీవనాధారాలకు రక్షణ కల్పించడం మొదలైన చర్యలతో అటువంటి సర్దుబాటుకు నేపాల్ చాలా సంవత్సరాలుగా చురుగ్గా ప్రయత్నిస్తున్నది. అయితే వాతావరణ సంక్షోభానికి చారిత్రకంగా బాధ్యత ఉన్న పారిశ్రామిక సంపన్న దేశాల నుంచి నేపాల్‌కు తగు ఆర్థిక సహాయం లభించనే లేదు. తీవ్రమవుతున్న వాతావరణ ప్రమాదాలను, వినాశనకర వరదలను ఎదుర్కోవడానికి నేపాల్‌కు అంతర్జాతీయ సహకారం అత్యవసరం. ఎందుకంటే హిమాలయ ప్రాంతాల్లో సంభవించే ప్రాకృతిక విపత్తులు జాతీయ సరిహద్దులకు ఆవల ఉద్భవిస్తాయి. కనుక సంబంధిత దేశాల మధ్య సహకారం, సకాలంలో సమాచార మార్పిడి ఉండి తీరాలి.

నేపాల్ ప్రాంతపు హిమాలయాలు వేగంగా మారుతున్నాయి. హిమనీనదాలు క్షీణిస్తున్నాయి. భూతాపం హిమాలయ ప్రాంతాల సుస్థిర పరిస్థితులను వేగంగా మార్చివేస్తోంది. ఈ సంక్షోభ పరిస్థితులు మరింత తీవ్రతరం కాకుండా నివారించడమే మొదటిపని కావాలి. దశాబ్దాలుగా శిలాజ ఇంధనాల ఆధారిత అభివృద్ధి నుంచి అత్యధికంగా ప్రయోజనం పొందిన పారిశ్రామిక సంపన్న దేశాలకు కాలుష్యకారక ఉద్గారాలను వేగంగా తగ్గించాల్సిన ప్రత్యేక బాధ్యత ఉంది. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు, సాంకేతికతలు ఆ దేశాలకు సమృద్ధిగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధనాల వినియోగానికి వారు శీఘ్రగతిన పరివర్తన చెంది తీరాలి. అది ఆవశ్యక న్యాయబద్ధమైన మార్పు. అయితే సంపన్న దేశాలు ఈ మార్పు దిశగా ప్రస్థానించడం లేదన్నది ఒక కఠోర సత్యం.

ఈ పరిస్థితుల నుంచి నేపాల్ విధిగా ఒక పాఠాన్ని నేర్చుకోవాలి. వాతావరణ సంక్షోభానికి కారణమైన ఆర్థికాభివృద్ధి నమూనాను అనుకరించకూడదు. ఒక భిన్నమైన వ్యవస్థను నిర్మించుకునే అవకాశం తనకు ఉందనే వాస్తవాన్ని నేపాల్ గుర్తించాలి. అభివృద్ధి పేరిట సహజ వనరులను విచక్షణారహితంగా ఉపయోగించుకోవడాన్ని నిలిపివేయాలి. ప్రజల జీవనోపాధులకు, పర్యావరణ సమతౌల్యతకు ప్రాధాన్యమిచ్చే ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలి. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలలో నేపాల్ వాటా చారిత్రకంగా ఎప్పుడూ 0.1శాతం కంటే తక్కువగా ఉంటోంది. నేపాల్ తలసరి ఉద్గారాలు ప్రపంచంలోనే చాలా తక్కువ. అయినప్పటికీ తాను సృష్టించని, వాతావరణ సంక్షోభానికి ఆ దేశం అధిక మూల్యం చెల్లిస్తోంది. ఇది న్యాయవిరుద్ధం కాదూ? వాతావరణ మార్పుల ఫలితంగా అనివార్యమవుతున్న ఆర్థిక, ఆర్థికేతర నష్టాల నుంచి కోలుకునేందుకు

## భారత వైమానిక దళంలో చరిత్ర సృష్టించిన శక్తి శర్మ

మొదటి పేజీ తరువాయి

భారత వైమానిక దళంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. సాయుధ దళాల్లో ఎయిర్ వైస్ మార్షల్ లేదా దానికి సమానమైన హోదాను పొందిన మొట్టమొదటి మహిళా అధికారిగా (వైద్యేతర విభాగంలో) ఎయిర్ వైస్ మార్షల్ శక్తి శర్మ నిలిచారు. వాయుసేన ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. మంగళవారం ఆమె దిల్లీలోని ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (విద్య)గా బాధ్యతలు స్వీకరించారని తెలిపింది. గతంలో ఆమె ఎయిర్ కమోడోర్ హోదాలో ఉండేవారని పేర్కొంది.

శక్తి శర్మ 1994లో ఐఏఎఫ్ విద్యావిభాగంలో నియమితులయ్యారు. వైమానిక దళ శిక్షణ సంస్థలు, ఫీల్డ్ స్టేషన్లు, కమాండ్ హెడ్ క్వార్టర్స్, ఎయిర్ హెడ్ క్వార్టర్స్‌లలో విభిన్న బాధ్యతలు నిర్వర్తించారు. ఐఐటీ కాన్పూర్, పుణె విశ్వవిద్యాలయంలో 'ఐఏఎఫ్ చైర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'ను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. త్రివిధ దళాల నుంచి సైనిక పాఠశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేసిన మొదటి మహిళా అధికారిగానూ గతంలో చరిత్ర సృష్టించారు. మూడు దశాబ్దాలకుపైగా విశిష్ట సేవలతో ఆమె అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వాయుసేన తెలిపింది.

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే:

నెల్లూరు (నగర పాలక సంస్థ): 'దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందు మతానికి ఘోర అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాలు చోరీకి గురైనప్పుడు వైకాపా నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వైకాపా క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు.

"విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72 అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు.. కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దానిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను" అని కోటంరెడ్డి తెలిపారు.

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి:

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మంచి కంటే సృష్టించిన విధ్వంసమే ఎక్కువ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంప్త్ర ఝశీ) విమర్శించారు. దీనికి విద్యార్థుల భవిష్యత్తే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు నేటితో వెయ్యి రోజులు పూర్తయ్యాయని పేర్కొంటూ 'ఎక్స్'లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు.

"ప్రతిపక్షాలపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఉన్న శ్రద్ధ.. క్షేత్రస్థాయిలో పిల్లలు పడుతున్న గోస మీద ఎందుకు లేదు? ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీలు విద్యార్థులను వేధిస్తున్నాయి. కష్టపడి చదువుకున్నా సర్టిఫికెట్లు చేతికి రాక.. అటు ఉద్యోగాలకు, ఇటు పైచదువులకు వెళ్లలేక వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు.. దిల్లీకి మంత్రి కొండా సురేఖ

ఇటీవల గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. కుమార్తె వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు ఇచ్చింది. కమిటీ ఛైర్మన్ మల్లు రవికి ఆమె వివరణ ఇచ్చారు. అనంతరం కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను అధిష్ఠానానికి టీపీసీసీ పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ దిల్లీకి వెళ్లడం.. ఆమె విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ నెలకొంది.

మంత్రివర్గ విస్తరణపై జోరుగా ప్రచారం..

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై హస్తినలో జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులపై కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకోవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. నామినేటెడ్ పదవుల భర్తీపైనా నిర్ణయం ఉండే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ, పదవుల పంపకాల ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు దిల్లీ బాటపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి కొద్దిసేపటి క్రితమే దిల్లీ చేరుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే అక్కడ ఉన్నారు. అయితే పలువురు నేతలు మాత్రం బుధవారం స్వామినాథన్ ఫౌండేషన్‌కి వైఎస్ అవార్డు ప్రదాన కార్యక్రమం కోసం దిల్లీ వెళ్తున్నట్లు చెబుతున్నారు.

## 'అక్షర ఆంధ్ర'తో సత్ఫలితాలు:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేలా ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 2024లో 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత.. కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 82.1 శాతానికి చేరిందని, ఇప్పటివరకు 25 లక్షల మంది అక్షరాస్యులుగా మారారని లోకేశ్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా మార్చేందుకు 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. 'అక్షర ఆంధ్ర'లో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు. రాష్ట్రంలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు 98.97 శాతానికి పెరిగిందని, విద్యార్థుల హాజరును కూడా 85.41 శాతం నుంచి మరింత పెంచాలని దిశానిర్దేశం చేశారు.

## జిల్లా కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేసిన గవర్నర్

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: ఏపీ గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఐఆర్‌సీఎస్ 2024-25 వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. బాపట్ల, కృష్ణా, నెల్లూరు, కాకినాడ, పశ్చిమగోదావరి, నంద్యాల, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులను అందజేశారు. రెడ్‌క్రాస్‌లో వివిధ ప్రధాన మానవతా సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు వనరులను సమీకరించడంలో విశిష్ట సహకారం అందించినందుకు జిల్లా కలెక్టర్లను, రెడ్‌క్రాస్ అవార్డులు పొందిన ఇతర సంస్థలను, అధికారులను గవర్నర్ అభినందించారు.

అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, నంద్యాల, పల్నాడు, తిరుపతి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో మూడేళ్లుగా రూ.8.50 కోట్లతో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సహకారంతో 'మీ ఇంటికి మీ డాక్టర్' పథకం కింద 5 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని రెడ్‌క్రాస్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలు/విశ్వవిద్యాలయాలలో యూత్ రెడ్‌క్రాస్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, అకడమిక్ పాఠ్యాంశాల్లో రెడ్‌క్రాస్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. యూత్ రెడ్‌క్రాస్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ల సహాయాన్ని తీసుకోవాలని రాష్ట్రంలోని రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లను కోరారు.

## దేశ ప్రజలారా.. ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు.

"దేశ ప్రజలకు అభినందనలు. 7.8% వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోంది" అని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు.

**ఉజ్బెకిస్థాన్‌లో భారతీయులకు 30 రోజులు వీసా ఫ్రీ**

"పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. "ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది" అని ప్రధాని (ౡవీ వీశీఎఱ) అన్నారు.

## నీట్ నిరసనలు.. విద్యార్థులపై కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు

నీట్ నిరసనలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది. నిరసనలు చేపట్టిన వారిలో తీవ్ర నేర చరిత్ర కలిగి ఉన్న 2,873 మందిపై కొత్తగా కేసుల నమోదుకు కేంద్రం, దిల్లీ పోలీసులకు అనుమతినిచ్చింది. అదేవిధంగా.. ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 5న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విరమించుకుంటున్నట్లు సర్వోన్నత న్యాయస్థానానికి కాక్రోచ్ జనతా పార్టీ (జఞీ) తెలిపింది.

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎదుట ఈ అంశంపై వాదనలు సాగాయి. జులై 20-25 మధ్య దేశవ్యాప్తంగా నీట్ నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు తన అధికారాలను ఉపయోగించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. నీట్ రద్దు అనంతరం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామంటూ సీజేపీ ప్రతినిధులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు మూడు నెలల సమయం కోరారు. దీనికి అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఆ కేసులను కొట్టేసింది.

## బ్యాంకు ఆడిట్‌లో బయటపడిన రూ.7.40 కోట్ల నకిలీ నోట్లు

ఉత్తర్‌ప్రదేశ్ సహారన్‌పుర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లోని (ౡచీదీ) కరెన్సీ చెస్ట్‌లో సుమారు రూ.7.40 కోట్ల నకిలీ నోట్లు బయటపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు బ్యాంకు అధికారులతో పాటు ఓ హౌస్‌కీపర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ సీనియర్ డివిజనల్ మేనేజర్ రవి కుమార్ కేస్, కరెన్సీ చెస్ట్ మేనేజర్లు సుశీల్ శర్మ, అమిత్ కుమార్‌లను బ్యాంకు సస్పెండ్ చేసింది.కరెన్సీ చెస్ట్ నుంచి బ్యాంకు ప్రధాన కార్యాలయానికి పంపిన నగదులో రూ.4.30 లక్షలు తగ్గినట్లు అధికారులు గుర్తించారు. దీంతో పీఎన్‌బీ మేరఠ్ శాఖకు



సమాచారం అందించారు. వెంటనే బ్యాంకు నోడల్ అధికారి అరుణ్ కుమార్ అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. విశాల్ కుమార్ అనే పార్ట్‌టైమ్ హౌస్‌కీపర్ నోట్ల కట్టల నుంచి నగదు తీస్తున్నట్లు గుర్తించారు. దీంతో బ్యాంకు అధికారులు కరెన్సీ చెస్ట్‌లో ప్రత్యేక ఆడిట్ నిర్వహించారు. ఇందులో పలు అవకతవకలతో పాటు సుమారు రూ.7.40 కోట్ల విలువైన నకిలీ కరెన్సీ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రత్యేక విచారణ బృందాన్ని (ూ×ు) ఏర్పాటు చేసినట్లు డీఐజీ అభిషేక్ తెలిపారు. ఈ నకిలీ కరెన్సీని ఎవరు చేర్చారనే విషయంపై దర్యాప్తు కొనసాగుతోంది

## రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

వైకాపా నేతలకు ఓటమి భయం పట్టుకుంది

స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించనున్నట్లు అన్ని సర్వేలూ చెబుతున్నాయని సీఎం తెలిపారు. వైకాపా నేతలకు ఓడిపోతామనే భయం పట్టుకుందన్నారు. అందుకే ఏకగ్రీవాలు జరిగితే వదిలిపెట్టనంటూ గొడ్డలి పార్టీ నాయకుడు ఆ పార్టీ నేతలకు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఏకగ్రీవాలు చేస్తే మీరేం చేస్తారని వైకాపా నేతలను చంద్రబాబు ప్రశ్నించారు. "గ్రామాల్లో కావాల్సింది గొడవలు కాదు.. ఐకమత్యం. మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆయారాం.. గయారాం సంస్కృతికి చెక్ పెట్టేందుకే ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నాం. స్థానిక ఎన్నికలు జరిగితే చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతో వైకాపా నేతలు 'సర్' పేరిట హైకోర్టుకు వెళ్లారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నుంచి నిధులు నిలిచిపోతాయి" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి,

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, 2026:**





ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని చాకేపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ కృష్ణ, సర్వే అధికారులు తో కలిసి రీ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే ఽ బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు.

గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉండి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సర్వే పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచ్ లు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అనంతరం తాండూర్ మండలం మధునాపూర్ గ్రామ శివారులో వరి సాగు చేస్తున్న రైతులతో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల తహసిల్దార్ జ్యోత్స్నతో కలిసి మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ తమ పొలాలకు సమీపంలో చెరువు ఉందని, అందువల్లనే వరి సాగు చేస్తున్నామని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల ప్రక్రియ నిర్వహణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ జాబితాలో నోటీసులు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియను వేగవంతం చేసి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చి చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి,





**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, 2026:**

ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. మాదారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రక్రియను పరిశీలించి సిబ్బందితో ప్రక్రియ నిర్వహణ వివరాలు తెలుసుకుని, నోటీసుల పంపిణీ, విచారణకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేయూత పింఛన్లకు సంబంధించిన పనులు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఆయా పథకాల కింద చేపడుతున్న పనులు, పెండింగ్ అంశాలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు తమ పరిధిలోని పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని బోయపల్లి ప్రీ-ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల లను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బట్టి బోధనా విధానాలను రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను పరిశీలించారు. విచారణకు హాజరైన వారి నుంచి వివరాలు తెలుసుకుని, ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విచారణ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ పర్యటనలో తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని నిరాహార దీక్ష

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



సెప్టెంబర్ 1 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల టైగర్ జోన్ రద్దు చేయాలని భూమచారి గత 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నాడు దీనికి మద్దతుగా జన్నారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆయనకు మద్దతుగా నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు ఇదిలా ఉంటే గత కొన్ని సంవత్సరాల క్రితం యధావిధిగా అడవిలోని పశువులను మేపుకోవడానికి ఎంతో వెసులుబాటు ఉండేదని ఇప్పుడు పశువులను అడవిలోకి తీసుకొని వెళితే కవ్వాల టైగర్ రిజర్వ్ పేరుతో పశువుల కాపర్లపై అక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా వారికి ఇష్టం వచ్చినట్టు కొడుతున్నారనీ అన్నారు

**మనుషులు చనిపోతే కాల్చడానికి కట్టెలు ఇవ్వరా**

యధావిధిగా గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి వచ్చే సాంప్రదాయ పద్ధతిగా గ్రామాలలో మనుషులు చనిపోతే అడవి నుండి కట్టెలు తీసుకొచ్చి మనుషుల అంత్యక్రియలు చేసుకునేవారని అలాంటి కార్యక్రమాలు చేయడానికి కూడా అడవికి వెళ్ళిన అక్రమ కేసులు పెడుతున్నారని భూమాచారి ఆవేదన వ్యక్తం చేశారు

**ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇవ్వరా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇసుక తీసుకువస్తుంటే టైగర్ రిజర్వ్ అని కోర్ ఏరియా అని అటవీ శాఖ అధికారులు కొత్త కొత్త చట్టాలను తీసుకువస్తూ నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇవ్వకుండా ఆటంకాలు కలిగించడంతోపాటు ట్రాక్టర్లను తీసుకువచ్చి అక్రమంగా సీజ్ చేసి వాటిపై కూడా కేసులు వేస్తూ ట్రాక్టర్ యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు దీనిని కూడా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి రద్దుచేసి పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇంట్లకు యధావిధిగా ఇసుక ఇచ్చేంతవరకు నిరాహార దీక్ష ఆగదని భూమచారి ఆగ్రహం వ్యక్తం చేశారు

**అటవీశాఖ అధికారులకు ఇసుక ఎక్కడిది**

అటవీశాఖ అధికారులు అడవిలో నిర్మిస్తున్న భారీ భారీ వాస్ టవర్లకు ఇసుక ఎక్కడి నుండి తీసుకొస్తున్నారని వారు కూడా అక్రమంగా వాగుల నుండి తీసి వాష్ టవర్లను కడుతున్నారని అన్నారు అటవీశాఖ అధికారులు ఏమైనా కాలేశ్వరం నుండి టాక్సీలు కట్టి కొనుగోలు చేస్తున్నారా ఏంటి అని ఆయన పేర్కొన్నారు మరి అటవీ శాఖ అధికారులకు ఒక చట్టం మండలంలోని ప్రజలకు మరొక చట్టం అని ఆయన అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కవ్వాల్ టైగర్ జోన్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తే నే గాని నా యొక్క నిరాహార దీక్ష ఆగదని ఆయన జన సముద్రం న్యూస్ తో ఈరోజు మాట్లాడారు

# ఉపాధి హామీ పనులు కల్పించండి: పుల్లల చెరువు ఎస్సీ కాలనీ వాసులు.

**వర్షాలు లేక పొలం పనులు లేక ఇళ్ల వద్దనే ఉంటున్నాం ఎంపీడీవోకు అర్జీ అందజేసిన పుల్లలచెరువు ఎస్సీ కాలనీ వాసులు**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1పుల్లలచెరువు.**

పుల్లలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన ఉపాధి హామీ కూలీలు తమకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని కోరుతూ మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి (ఎంపీడీవో) అర్జీ అందజేశారు.

ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో వ్యవసాయ పనులు కూడా అందుబాటులో లేవని, దీంతో తాము పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉండాల్సి వస్తోందని కూలీలు తెలిపారు. తమకు ఉపాధి కల్పించేందుకు గ్రామంలో ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలని వారు ఎంపీడీవోను కోరారు.

అలాగే ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ డిమాండ్ ఫారం కూడా సమర్పించినట్లు కూలీలు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తే తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కూలీలు పేర్కొన్నారు.

# ఎల్లమ్మబండ హిందు, ముస్లిం క్రిస్టియన్ స్మశానవాటిక సుందరికరణ పనులను పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 2**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు, ముస్లిం మరియు క్రిస్టియన్ స్మశానవాటిక లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటికలో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, ఖాజా, నవాజ్, సమ్మద్, కైసర్, సుల్తాన్, ఖాజా, ఖలీమ్, ఇంతియాజ్, గౌస్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీపై కాంగ్రెస్ నాయకుల హర్షం

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 1(జనసముద్రం)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్తోందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శనిగరపు వెంకటేష్ అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1,400 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు సన్నబియ్యం, పౌష్టికాహారం అందడంతో వారి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన పేదలను గుర్తించి ప్రతి కుటుంబానికి కార్డు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని వెంకటేష్ తెలిపారు. కలెక్టర్ నుంచి ఆర్డీవో, తహసీల్దార్ వరకు అధికారులు ప్రజలకు సేవలందిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్‌కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కడారి సురేందర్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అంచనగిరి వెంకటరమణ, ఎలకంటి అరుణ, కొమ్మిడి కల్పనాదేవి, గొల్లె రాధ, అల్లం భాగ్య, ప్రమీలారెడ్డి, కందాల మొగిలి, బోనగిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పై స్టే ఎత్తివేత

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి సింగిల్ బెంచ్ విధించిన స్టేను ఎత్తివేస్తూ గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పట్ల కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

స్టే కారణంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడికి కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే.తెలిపారు.

# దేవరకొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం

**-జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



పేద ప్రజలకు అత్యవసర వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రికి 'సమాచార హక్కు ప్రచార్ సమితి' రాష్ట్ర అధ్యక్షులు కాత్రావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి

?స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ మాత్రు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, జెండా ఊపి అంబులెన్స్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద రోగులకు సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాత్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడటం, అత్యవసర సమయాల్లో పేద రోగులకు అండగా నిలవడమే తమ సంస్థ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, ఆర్‌టీఐ కమిటీ సభ్యులు ఎస్.కె. కైసర్, ఎం. నరేష్, లక్ష్మీనారాయణ, హరీష్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అరుణ్, అఫ్రోజ్ తదితరులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

జనసముద్రం

బుధవారం సెప్టెంబర్ 02, 2026

# భూదాన భూముల కోసం బాధితుల పోరుబాట

-వెంటనే సర్వే చేసి పట్టాదారులకు భూములు అప్పగించాలి

-కడ్తాల్ మండల ఎమ్ఆర్పిఎస్ అధ్యక్షుడు అబ్బు రమేష్ మాదిగ డిమాండ్

-సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదు





**కడ్తాల్ న్యూస్ (సెప్టెంబర్ 1)జనసముద్రం**

భూదాన భూములకు పట్టాలు పొందిన బాధితులకు న్యాయం చేయాలని, పట్టాల్లో ఉన్న భూములను వెంటనే సర్వే చేసి సంబంధిత పట్టాదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ కడ్తాల్ మండల ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షుడు అబ్బు రమేష్ మాదిగ ఆధ్వర్యంలో బాధితులు పోరుబాట పట్టారు.

కడ్తాల్ మండలంలోని కడ్తాల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 260/9లో ఉన్న సుమారు 140 ఎకరాల భూదాన భూములను వెంటనే సర్వే చేసి భూదాన పట్టాదారులకు అప్పగించాలని అబ్బు రమేష్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 20 ఏళ్ల క్రితం సర్వే నంబర్ 260/9లోని భూదాన భూములకు సుమారు 50 మంది బాధితులకు పట్టాలు అందజేసినప్పటికీ, ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు భూములను సర్వే చేసి హద్దులు చూపించలేదని ఆరోపించారు. పట్టాలు ఇచ్చిన భూములను వెంటనే సర్వే చేసి, బాధితులకు భూములను అప్పగించాలని కోరారు.

"పట్టాలు ఇచ్చి ఏళ్ల తరబడి గడిచినా భూములను చూపించకపోవడం బాధితులపై అన్యాయం చేయడమే. వెంటనే సర్వే పూర్తి చేసి పట్టాదారులకు వారి భూములను అప్పగించాలి" అని అబ్బు రమేష్ స్పష్టం చేశారు.

భూదాన భూముల సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించకపోతే ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. భూముల సర్వే చేసి బాధితులకు అప్పగించే వరకు పోరాటం కొనసాగుతుందని, "ఇది ఆరంభం మాత్రమే.. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

అనంతరం భూదాన భూములకు సంబంధించిన పత్రాలను అధికారులకు అందజేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భూముల్లో జరుగుతున్న తవ్వకాలు లేదా ఇతర కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు

# రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి,

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, 2026:**



భూ వివాదాల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియపై మండల తహసిల్దార్, సర్వేయర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సర్వే చేసిన విస్తీర్ణానికి సంబంధించి కొ-రిలేషన్ స్టేట్‌మెంట్‌ను పూర్తి చేయాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా ఎలాంటి జాప్యం లేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, 2026:**



జిల్లాలో జాతీయ రహదారి 63 రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి డి.ఎ.ఓ. రమేష్ తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు పరచిపాత పెన్షన్ పునరుద్ధరించాలని హోరెత్తిన నిరసనలు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంట




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి



రాం రాజయ్య రాష్ట్ర అధ్యక్షుడు టిజి టిటియఫ్

-సిపిఎస్ అంతం

-ఓ.పి.ఎస్ పంతం అంటూ ఉపాధ్యాయుల పిడికిళ్లు

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 సెప్టెంబర్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిపిఎస్ ను రద్దుపరిచి ఓపిఎస్ ను పునరుద్ధరించాలంటూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్ లు ధరించి పిడికెళ్లతో నిరసనలకు చేపట్టారు.

సెప్టెంబర్ 1 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించిన విషయం విధితమే.

ఈ మేరకు జమ్మికుంట మండలంలోని జిల్లా పరిషత్ (బాలురు) ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి, ప్రాథమికోన్నత పాఠశాల మాచనపల్లి లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ లతో నిరసనలకు దిగారు.

2003 డిఎస్సి తర్వాత నియామకం కాబడిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుపరచాలంటూ ఉపాధ్యాయులు ఉద్యమానికి సై అంటూ గళం విప్పారు.

పెన్షన్ ఉపాధ్యాయుల హక్కుగా పేర్కొన్నారు.

తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకొని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలకు పరిష్కారం మార్గం చూపాలని "డిమాండ్" చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు రాం. రాజయ్య యం. సంతోష్ కుమార్, కె.రవీందర్ రెడ్డి, దబ్బెడ రవీందర్, నరహరి, పెండెం శ్రీనివాస్, నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

బ్రాహ్మణ వెల్లంలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

**జన సముద్రం న్యూస్ । నార్కట్‌పల్లి నల్లగొండ । సెప్టెంబర్ 1**

దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక నివాళి కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు హాజరుకానున్నారుసెప్టెంబర్ 02 బుధవారం ఉదయం నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో వైఎస్సార్ గారి వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించనున్నారు.అనంతరం నిర్వహించే వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను స్మరించుకోనున్నారు. ముఖ్యంగా రైతులు పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకోనున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.దయచేసి గమనించగలరు

# మాదిగ దళ పోరాట సమితి రామాపురం మండల అధ్యక్షుడిగా అగ్రహారం రాణా ప్రతాప్ నియామకం

**రామాపురం, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 01:**



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రామాపురం మండల మాదిగ దళ పోరాట సమితి అధ్యక్షుడిగా అగ్రహారంరాణా ప్రతాప్ నియమితులయ్యారు. సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో సంస్థ బలోపేతానికి, దళిత హక్కుల సాధనకు రాణా ప్రతాప్ నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆకాంక్షించింది. తన నియామకానికి సహకరించిన సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ మరియు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు రాణా ప్రతాప్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మండలంలో సమితి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేద కుటుంబాలకు ఎంతో ఆసరా : నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 1;**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తెలిపారు. వృద్ధులకు అండగా, వికలాంగులకు భరోసాగా, నిరుపేద కుటుంబాలకు చేయూతగా, ప్రతి ఇంటికి సంక్షేమ వెలుగులు నింపుతూ... ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకాన్ని ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తుందని ఈ సందర్భంగా శివారెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మరియు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముందుకు దూసుకెళు న్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కూటమి శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పేదల గుండెల్లో నమ్మకం... ఎన్టీఆర్ భరోసా! ప్రతి ఇంటికి సంక్షేమం... కూటమి ప్రభుత్వ సంకల్పం! ప్రజల కోసం -- ప్రజలతో -- ప్రజల సంక్షేమం కోసం! పని చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని శివారెడ్డి అన్నారు.

# మానవత్వానికి నిదర్శనం మంత్రి సీతక్క ఓదార్పు





**మహబూబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం సెప్టెంబర్ 1.**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కోసం గంగారం వచ్చిన మంత్రి సీతక్క తనలోని మానవత్వాన్ని కార్యకర్తల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను మరోసారి చాటుకున్నారు. గంగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ చింత సారక్క భర్త చింత బక్కయ్య సంవత్సరికం సందర్భంగా విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేసారు ఈ కార్యక్రమానికి ఆ రోజు వీలు వీలు కుదరక రాలేదు ఈరోజు ఎలాగైనా నివాళులు అర్పించాలని తన కాన్వాయి వెళ్లలేని పరిస్థితిలో బైకు మీద కొంత దూరం కాలినడకన కిలోమీటర్ పైగా వాగులు వంకలు బురదలో నడుచుకుంటూ వెళ్లి చింత బక్కయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. సీతక్క గొప్ప మనసుకు అక్కడున్న ప్రజలంతా కంటతడి పెట్టుకున్నారు. ఇది కదా నాయకత్వ లక్షణం కార్యకర్తలను కుటుంబ సభ్యులు లాగా చూసుకోవడం అంటే అని మండల ప్రజలంతా కొనియాడారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన సభాస్థల్లో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముడిగ వీరభద్ర పోతయ్య మాజీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ స్వర్ణపాక సరోజన జగ్గారావు మాజీ జడ్పిటిసి ఈసం రమ సురేష్ యూత్ అధ్యక్షులు ఈసం హరికృష్ణ మాజీ అధ్యక్షులు మొడిగే విజయ్ కుమార్ గంగారం సర్పంచ్ జజరి రాము మడగుడ సర్పంచ్ ఈసం సురేష్ కోడిశెలమిట్ట సర్పంచ్ బచ్చల లక్ష్మణరావు కోమట్ల గూడెం సర్పంచ్ గుంట రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 5వ వార్డు చెన్నకేశవ కాలనీలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 1;**



శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం లోని 5వ వార్డు చెన్నకేశవ కాలనీలో పింఛను పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ వార్డు చెన్నకేశవ కాలనీ ఆలేటి వాసు, నార్ల రాములు సచివాలయ సిబ్బందితో కలిసి సెప్టెంబర్ నెల తాలూకా పింఛన్లు పంపిణీ చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మదన్మోహన్, షఫీ నాయక్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్సెప్టెంబర్ 1**

లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి,వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, పెన్షన్లు పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ లక్కిరెడ్డిపల్లి టౌన్ లో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సెప్పినాయక్ పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్ యాదవ్ , మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్ ,మురికినాటి వెంకటరమణ, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్, రమణ, గ్రామ అధ్యక్షుడు సహదేవ, మాజీ సర్పంచ్ అన్నయ్య, శ్రీరాములు,చిట్లూరు చలపతి, మద్రిపాటి వెంకటేశు, యోగేంద్ర, తుమ్మల హరి, జనార్ధన, శ్రీహరి,మణి,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

**-పెన్షన్ పంపిణీతో ముగిసిన నర్సాపురం పర్యటన**

**నరసాపురం సెప్టెంబర్ 1 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్యమంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమని స్వామి అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి



ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు.



మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణించారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# కోటగిరి మండలంలోని ఇరిగేషన్ ఆఫీసులో నల్ల బ్యాడ్జితో నిరసన

**నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 01 (విజన్ ప్రభ)**

కోటగిరి: మండల కేంద్రంలోని ఇరిగేషన్ ఆఫీస్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని తెలియజేశారు సిపిఎస్ రద్దు అంటూ ఓ పి ఎస్ ముద్దు అంటూ నల్ల బ్యాడ్జితో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి ఇచ్చిన హామీలను నిర్వహించాలని అన్నారు ఇకనైనా ఈ ప్రభుత్వం సిపిఎస్ రద్దు విషయంలో ఆలోచించి రద్దు చేయాలని కోరుతున్నారు ఓ పిఎస్ ముద్దు అంటూ ఓ పి ఎస్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ పింఛన్ అవకాశం లేకుండా చేశారని కొనియాడారు ఉద్యోగులపై ఇంత చిన్న చూపు ఎందుకు ప్రభుత్వానికి అని అడిగినారు ఓ పి ఎస్ వెంటనే అమలు చేయాలని అన్నారు లేనియెడల ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం



నిర్వహిస్తామని ఈ నల్ల బ్యాడ్జిలతో నిరసన ఓ పి ఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు సిపిఎస్ రద్దు చేసి ఇకనైనా ప్రభుత్వ ఉద్యోగులకు ఆదుకోవాలని అన్నారు ఈ ప్రభుత్వం ఓ పి ఎస్ అమలు చేస్తానని హామీ ఇచ్చి మార్చారని అన్నారు ఇప్పటికైనా కనులు తెరిచి ఓ పి ఎస్ అమలు చేయాలని తెలియజేశారు లేనియెడల పెద్ద మొత్తం మీద పోరాటం జరుగుతుందని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కోటగిరి ఇరిగేషన్ డి ఈ రఫీ ఇరిగేషన్ ఏఈ రవికుమార్ ఇరిగేషన్ జూనియర్ అసిస్టెంట్ పివి మోహన్ ఇరిగేషన్ ఔట్సోర్స్ ఉద్యోగులు ఇరిగేషన్ లస్కర్లు ఆఫీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం: సబితా ఇంద్రారెడ్డి

**-బాలాపూర్‌లో 2 వ తారీకు బీఆర్ఎస్ నిరసన ర్యాలీ**

**- 6 గ్యారంటీల బాకీ కార్డులు, 420 హామీల ఫ్లెక్సీల ప్రదర్శన**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (సెప్టెంబర్ 1)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేపు (సెప్టెంబర్ 2, బుధవారం) మహేశ్వరం నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి



కార్యాలయం వెల్లడించింది.

ఉదయం 10 గంటలకు బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ వద్ద నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ సంస్థల నాయకులు సమావేశం కానున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో జాప్యం జరుగుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో 6 గ్యారంటీల వైఫల్యాలను సూచించే బాకీ కార్డుల పంపిణీతో పాటు 420 హామీలను ప్రస్తావిస్తూ ఫ్లెక్సీల ప్రదర్శన చేపట్టనున్నట్లు పేర్కొంది.

అనంతరం విశాల్ మార్ట్ నుంచి బడంగ్‌పేట్‌లోని తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటలలోపు విశాల్ మార్ట్ వద్దకు చేరుకోవాలని సబితా ఇంద్రారెడ్డి కార్యాలయం (పిఏ ) విజ్ఞప్తి చేసారు

# మైనారిటీ మహిళలకు ఆర్థిక చేయూత

**ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం ద్వారా రూ.50 వేల సాయం**

**మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో కార్యక్రమంలో పాల్గొన్న మౌలాలి కాంగ్రెస్ నాయకులు**

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం ద్వారా మౌలాలి డివిజన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన అర్హులైన మైనారిటీ వితంతువులు, సింగిల్ ఉమెన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంబంధించిన రూ.50,000 విలువైన చెక్కులను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్ చేతుల మీదుగా అందజేశారు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 186 మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 186 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, డివిజన్ జనరల్ సెక్రటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్, ఫారూఖ్, షకీల్, ప్రేమ్, జాన్వి తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తమకు సహకరించిన నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సేవలో ప్రత్యేక ముద్ర.. సీఐ పులి రమేష్‌కు ఘన వీడ్కోలు

**-స్నేహపూర్వక సేవలకు గుర్తుగా: సీఐ పులి రమేష్**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 1:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన పులి రమేష్ బదిలీపై వెళ్తుండటంతో మండలంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.సీఐ పులి రమేష్ ప్రజలతో



స్నేహపూర్వకంగా మెలుగుతూ, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉంటూ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేసిన తీరు అభినందనీయమన్నారు.ఎల్కతుర్తి మండలంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించడంలో ఆయన చేసిన సేవలను నాయకులు, కార్యకర్తలు కొనియాడారు."సీఐ పులి రమేష్ మంచి పోలీస్ అధికారిగా, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగిన వ్యక్తిగా మా మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ఆయన బదిలీ మాకు బాధ కలిగిస్తోంది. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం" అని నాయకులు పేర్కొన్నారు.ఎల్కతుర్తిలో సీఐ పులి రమేష్ అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని, ఆయన భవిష్యత్ సేవా ప్రయాణం విజయవంతంగా సాగాలని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ రాస్తారోకో



**చింతపల్లి, సెప్టెంబర్ 1 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై జరిగిన దాడి, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై దాడిని నిరసిస్తూ చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చింతపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడుతూ, ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి ఆయన తల్లిని అవమానించడం, ఇంటి సామగ్రిని ధ్వంసం చేయడం అత్యంత దారుణమని ఖండించారు.పోలీసులు వెంటనే బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి నిష్పక్షపాత విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివర్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుకుడపు రామకృష్ణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, బీజేపీ మైనారిటీ జిల్లా కార్యదర్శి జహంగీర్, మండల ఉపాధ్యక్షుడు కొణిదెల శ్రీను, ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీను, పున్న భీమేష్, బూత్ అధ్యక్షులు గజ్జె అభినవ్, పాలకుర్ల రాజు, మొగిలమోని మల్లేష్‌లతో పాటు వార్డు సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆవరణలో వృద్ధుడి మృతి

**-శరీరంపై రక్తపు మరకలతో అనుమానాలు**

**జన సముద్రం న్యూస్ । నాంపల్లి, నల్లగొండ । సెప్టెంబర్ 1:**

నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామంలో ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. గ్రామపంచాయతీ ఆవరణలో ఉరివేసుకున్న స్థితిలో కనిపించిన వృద్ధుడి శరీరంపై రక్తపు మరకలు ఉండటంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మహమ్మదాపురం గ్రామానికి చెందిన కటికం సత్తయ్య (75) ఒంటరిగా నివసిస్తూ బర్రెలను కాచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సత్తయ్య భార్యను కుమార్తె చంద్రకళ ఇటీవల తెనాలికి తీసుకెళ్లడంతో ఆయన గ్రామంలో ఒంటరిగా ఉంటున్నాడు.ఆగస్టు 31న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో గ్రామపంచాయతీ ఆవరణలో పిల్లలు ఉపయోగించే చీర పీలికలతో సత్తయ్య ఉరివేసుకున్న స్థితిలో ఉన్నట్లు గ్రామపంచాయతీ సిబ్బంది బైరపాక ఎల్లయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుమారుడు కటికం వెంకటయ్య రాత్రి సుమారు 8 గంటలకు అక్కడికి చేరుకుని తన తండ్రిని పరిశీలించాడు.అయితే సత్తయ్య శరీరంపై కొన్ని చోట్ల రక్తపు మరకలు కనిపించడంతో ఆయన మృతిపై వెంకటయ్య అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి తన తండ్రి మృతికి గల వాస్తవ కారణాలను వెలుగులోకి తీసుకురావాలని కోరాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. సత్తయ్య మృతికి గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ...

**కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు ఉచిత కోచింగ్‌తో పాటు వసతి సౌకర్యం...**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1 (రామావర్శుల) బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పోలీస్ శాఖ శుభవార్త అందించింది. నూతనంగా వెలువడనున్న పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐపీఎస్ సూచనల మేరకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగాలకు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఉచిత శిక్షణ, ఉచిత వసతి పొందదలచిన అభ్యర్థులు ముందుగా దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్‌ను ఈ నెల 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు భద్రాచలం పట్టణ పోలీస్



స్టేషన్‌లో సమర్పించాలని తెలిపారు.

పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉచిత శిక్షణ ద్వారా తమ లక్ష్యాలను సాధించేందుకు ముందుకు రావాలని భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు గారు కోరారు.

# ఇరుకు గల్లి తో ప్రయాణికులకు ఇక్కట్లు ఎన్నో.. ?

**-జమ్మికుంట (మేదరి వాడ) కాలనీని రోడ్డు వెడల్పు చేయాలని వాహనదారుల వేడుకలు**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 సెప్టెంబర్**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం లోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట (టౌన్) లోని మేదరివాడ కాలనీ లో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్డు గల్లి చిన్నది కావడంతో జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ కు వెళ్లే దారి చాలా ఇరుకుగా ఉండడం మూలంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఆటోలు, బైకులు, భారీ వాహనాలు, లారీలతో, ప్రైవేట్ వాహనాలతో రోడ్డు పూర్తిగా




నిండుకుంటుంది. తీవ్ర రద్దీ మూలంగా గంటల కొద్దీ వేచి చూసే పరిస్థితి నెలకొంది.ప్రతిరోజు ఉదయం వేకువ జాము నాలుగు గంటల నుండి రాత్రి పది గంట వరకు నిత్యం రద్దీగా ఉండే ఈ జమ్మికుంట మేదరి వాడ కాలనీ పై హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు. జమ్మికుంట




మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే ప్రత్యేక చొరవ తీసుకొని మేదరి వాడ కాలనీ రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని పాదాచారులు, ప్రయాణికులు, సామాజిక కార్యకర్తలు "డిమాండ్" చేస్తున్నారు.

# ప్రజాధనానికి లెక్క చెప్పాలి.. పదవికి రాజీనామా చేయాలి..!: కాంగ్రెస్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్1 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ.

అనంతరం ప్రజాధనానికి లెక్క చెప్పాలని, ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్, యూబీ రోడ్, నెహ్రూ మార్కెట్, జీసీసీ రోడ్డు మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..





దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడైనా ప్రజలకు దూరంగా ఉంటూ, సుమారు 1000 రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమైతే ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడే ప్రజలకు దూరంగా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఏమిటని నిలదీశారు.

గత మూడు సంవత్సరాలుగా ప్రజల సొమ్ము రూ.22 కోట్ల 24 లక్షల 40 వేల మొత్తాన్ని తీసుకుంటూ ప్రజలకు ముఖం చూపించని వ్యక్తి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ప్రజల పక్షాన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేసిన డిమాండ్ ను ప్రజలు సమర్థిస్తున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు.ఈ డిమాండ్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండల కేంద్రాల్లో సైకిల్, మోటార్‌సైకిల్ ర్యాలీలు, జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని, అంబేద్కర్ చౌరస్తాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సీఎం ఆదేశాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అమలు చేస్తారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ బైక్ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాళికామాత ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవం

**చింతపల్లి, సెప్టెంబర్ 1 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామంలో వెలసి భక్తుల కోరికలు తీర్చే శ్రీ కాళికామాత--శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా విరాట్ నగర్--కుర్మపల్లి ఎక్స్ రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆలయ ముఖద్వారాన్ని (కమాన్ )మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్థుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ





సందర్భంగా ఆలయ ముఖద్వారం నిర్మాణ దాత ముంజంపల్లి సత్యనారాయణ కుమారుడు, దేవస్థానం చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరాచారి దంపతులను దేవస్థాన కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కుర్మపల్లి సర్పంచ్ కట్ట మహేష్, దేవస్థాన కమిటీ సభ్యులు, విరాట్ నగర్, కుర్మపల్లి, కుర్మేడ్, గొల్లపల్లి గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ముది గుంట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, 2026:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం రోజున ముదిగుంట గ్రామంలో సర్పంచ్ ఆకుల రవి కుమార్, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు, ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల రవి కుమార్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమం చేపడుతున్నట్టు, దానిలో భాగంగా ప్రజలకు నూతన రేషన్ కార్డుల మంజూరు, నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టి అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తి సంధ్యారాణి-పెద్దిరాజు, వార్డు సభ్యులు పాశం రాజశేఖర్, మనోహర్, భాగ్యలక్ష్మి, తిమోతి, కొట్టాల మల్లన్న, సుమన్, లింగయ్య, రాజయ్య, మహేష్, కిరణ్ గౌడ్, పాల్గొన్నారు

## పోలీస్ చలాన్ల నుంచి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్‌ను టాంపరింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1:**



పోలీస్ చలాన్ల నుంచి తప్పించుకునే ఉద్దేశంతో వాహనం నంబర్ ప్లేట్‌ను టాంపరింగ్ చేసి, అసలు రిజిస్ట్రేషన్ నంబర్ స్పష్టంగా కనిపించకుండా చేసిన పి. జంపయ్యపై భీమారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు భీమారం ఎస్ఐ ఎ. రాజేందర్ తెలిపారు. ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో ఏదైతే నెంబర్ రవాణా శాఖ నుండి వాహనానికి కేటాయించిన నెంబర్ ను మాత్రమే వాహనానికి వినియోగించాలని, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెంచినట్లైతే కఠిన చర్యలు తీసుకోబడతాయని, చట్టం ముందు అందరూ సమానమే ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని సూచించారు

## ఆరాచకం వద్దు.. అభివృద్ధే ముద్దు..!

**-రెంటాలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**

**-ముఖ్య అతిథులుగా లావు, జూలకంటి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, సెప్టెంబర్ 1:**





అరాచకం వద్దు.., అభివృద్దే ముద్దు అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రెంటాల గ్రామంలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్యాక్షన్ ను వీడి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యువత దృష్టి సారించాలని కోరారు. గొడవలకు దిగితే, కుటుంబాలున రోడ్డు పాలు అవుతాయని హితువు పలికారు. విగ్రహాలు పెట్టడంతోపాటు మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మున్నా ప్రభు రాజు,మందలపు హనిమిరెడ్డి, రామకృష్ణ, పేరం సీతమ్మ, పేరం సర్వారెడ్డి,శేరెడ్డి ప్రదీప్ రెడ్డి, గొంటు మల్లేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్కట్ పల్లి పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**యాదాద్రి భువనగిరి జిల్లా :సెప్టెంబర్ 01: (విజన్ ప్రభ)**

వలిగొండ :మండల పరిధిలోని గోల్నేపల్లి గ్రామంలో మంగళవారం రోజున వర్కట్పల్లి పి హెచ్ సి ఆధ్వర్యంలోఉచిత టీబి ఎక్స్ రే క్యాంపునిర్వహించారు స్థానిక సర్పంచ్ రాణి మధు సమక్షంలో జరిగిన ఈ శిబిరంలో గ్రామస్తులకు క్షయ టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు ఉచితంగా ఎక్స్ రేలు తీశారు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ,ఎం ఎల్ హెచ్ . పి శిరీష ఏఎన్ఎం శాలిని ,ఆశ వర్కర్లు కాసుల సుష్మ రేగుల గడ్డ లక్ష్మ వంగాల ధనమ్మ తుర్కపల్లి మమత జానకి టీ బి, విభాగం ప్రతినిధి కారబోరు స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు.. శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 01,**



ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , ప్రగడపల్లి పంచాయతీ గుంజవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ...పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో తోడ్పాటును అందిస్తోంది. ప్రతి నెలా పెన్షన్ అందించడం ద్వారా వారి జీవనానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది, ప్రగడపల్లి పంచాయతీ, గుంజవరం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తాం. పేదల సంక్షేమం, వారి ఆత్మగౌరవం కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం" అని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడికి విరాళం అందజేసిన అలీలుద్దీన్

**వెల్దండ,సెప్టెంబర్,02(జనసముద్రం న్యూస్)**



మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి విరాళంగా 11000/- వేల రూపాయలు చెర్కూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహమ్మద్ అలీలుద్దీన్ పెద్దమ్మ గుడి చైర్మన్ వంగూరి పర్వతాలు కి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ ,బొజ్జయ్య, అల్లాజి గొడుగు జంగయ్య , వంగూరి కరుణాకర్ ,వంగూరి తిరుపతయ్య శేఖర్ ఏదన్న తదితరులు పాల్గొన్నారు .

## మత్తుకు దూరంగా ఉంటే యువతకు ఉజ్వల భవిష్యత్తు.

**నడిగూడెం ఆగస్టు 01 (విజన్ ప్రభ )**



నడిగూడెం గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో బ్రహ్మకుమారి సంస్థ ,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలోనిషాముక్తుభారత్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు .ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సత్ప్రవర్తన సన్మార్గంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు చుక్క వీరయ్య ,రాము ,కోరారు .ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ ఆఫీసర్స్ కర్నాటి శ్రీధర్ గుండు నాగరాజు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ తేరాల ఉపేందర్ అధ్యాపకులు బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు రవీందర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రానబోతు వెంకట్ రెడ్డి సేవలు మరువలేనివి.

**నడిగూడెం ఆగస్టు01 (విజన్ ప్రభ )**



నడిగూడెం మండల పరిధిలోని కరీరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణబోతు వెంకటరెడ్డి సేవలు మరువలేనివని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు మంగళవారం వెంకటరెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికిపూలమాలవేసి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతం కోసం నిబద్ధత కలిగిన కార్యకర్తగా నాయకుడిగా పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన సేవలను కొనియాడారు కార్యకర్తల పార్టీకి వెన్నుముకని పార్టీ కోసం కష్టపడా కార్యకర్తను పార్టీ ఎప్పుడు గుర్తుంచుకుంటుందన్నారు వరి వెంట కరివిరాల మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ వార్డ్ నెంబర్లు దోసపాటి రమేష్ జానిమియా మేకల విజయ్ గార్ల పాటి శ్రీనివాస్ రెడ్డి పల్లపు గోపాల్ రామయ్య నాణేషబ్ పాతకోట్ల మహేష్ తదితరులు నివాళి అర్పించారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నడిగూడెం ఆగస్టు01 (విజన్ ప్రభ )**



నడిగూడెం :పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మంగళవారం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలోఅధ్యాపకులు కర్నాటి శ్రీధర్ ,సిహెచ్ కృష్ణ, ఈశ్వర్ ,జినాగరాజు ,రజిత, మదారు ,వీరన్న ,కొల్లు శ్రీనివాసు ,డి శ్రీనివాస్ రావు వెంకటేశ్వరరావు ,తేజశ్రీ నాగరాజు, ఉపేందర్, రాములు ,రవి వర్మ తదితరులు సంఘీభావం తెలిపారు.

## చిలుకూరులో ఘనంగా తెలంగాణ జలసిరి కార్యక్రమం -- భారీ ర్యాలీ

**చిలుకూరు ఆగస్టు 01 (విజన్ ప్రభ:)**



చిలుకూరు:తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా చిలుకూరు గ్రామంలో రైతులు, గ్రామ ప్రజలతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. నీటి ఆవశ్యకత, భవిష్యత్‌లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరతనుఎదుర్కోవడం, నీటి పొదుపు, భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు నిర్మించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను రీచార్జ్ చేయడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండాచేయవచ్చని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య పాల్గొనగా, ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, ఎంపీడీఓ ముక్కపాటి నరసింహారావు, ఏపీఓ నిర్మల, పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా చిలుకూరు గ్రామంలో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా అధికారులు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి

ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1

ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామపంచాయతీలో మంగళవారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి.

ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి పార్టీ యూనిట్ ఇంచార్జ్ కదిరి చంద్రపాల్ బూత్ కో కన్వీనర్ బి చిన్నబాబు. పుల్లారెడ్డి కడపయ్య వెంకటసుబ్బయ్య జయన్న లక్ష్మిరెడ్డి రమేష్ రెడ్డి



పూజలయ్య పెంచలయ్య వెంకటసుబ్బయ్య యోహాను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 1:

ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామం అరుంధతికాలనీ లో మంగళవారం పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వి. నరసింహులు, సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, సచివాలయం సెక్రటరీ దినేష్, మహిళా పోలీస్ శైలజ కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను పంపిణీ చేశారు

## సంగం మండలం వంగళ్లు గ్రామంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన





**- వంగల్లులో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అంద జేసి వారి యోగక్షేమాలను తెలుసుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**- ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రమంతా పింఛన్ల పండుగ**

నెల్లూరు, సెప్టెంబర్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

రాష్ట్రవ్యాప్తంగా 61,92,522 మంది లబ్ధిదారులకు రూ. 2,694 కోట్లు పింఛన్ మొత్తాన్ని వారి ఇళ్ల వద్ద అందిస్తున్నాం

నెల్లూరు జిల్లాలో 2,87,970 మందికి రూ. 126 కోట్లు 14 లక్షల 96 వేలు పంపిణీ చేస్తున్నాం

వంగల్లులో 431 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 4 వేలు అందజేస్తున్నాం

పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రతి నెలా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం పింఛన్ల పంపిణీలో పాల్గొంటుంది : మంత్రి ఆనం పింఛన్లు పంపిణీ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు : మంత్రి ఆనం

## ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు 150ఫ్యాన్ల విరాళం

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 01

నాగార్జునసాగర్, విజయపురి సౌత్: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్గవర్నమెంట్డిగ్రీకళాశాల, నాగార్జునసాగర్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అలుమ్ని సభ్యులు 150 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, అల్యూమ్ని ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి , పి.వి. రమణ తో పాటు ఇతర పూర్వ విద్యార్థులు కలిసి ఈ ఫ్యాన్లను కళాశాలకు అందజేశారు.

విద్యార్థులు నివసించే వసతి గృహాల్లో ఫ్యాన్ల అవసరాన్ని గుర్తించి, పూర్వ విద్యార్థులు స్పందించి 150 ఫ్యాన్లను అందించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం. విద్యార్థుల సౌకర్యార్థం 150ఫ్యాన్లను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం" అని పేర్కొన్నారు.





అల్యూమ్ని సభ్యులు అందించిన సహకారం వల్ల విద్యార్థుల వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయని కళాశాల సిబ్బంది తెలిపారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి మరింత సహకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, అల్యూమ్ని సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమం -గ్రామాల అభివృద్ధి రెండింటి నీ పరుగులు పెట్టి స్తున్న కూటమి. ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం.



నెల్లూరు, సెప్టెంబర్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

పేదవాడి చేతి కి పించన్ ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన దైర్యం అధికారంలోకి వచ్చాక గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, కేశవరం పంచాయతీ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం దాదాపు రూ. 8.70 కోట్లు వెచ్చించామని గూడూరు శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం కోట మండలపరిధిలో ని కేశవరం పంచాయతీ రాఘవాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశవరం పంచాయతీలోనే ప్రతి నెలా 570 మందికి రూ. 22.80 లక్షల పింఛన్ సాయం అందిస్తున్నామన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 397 మంది రైతులకు రూ. 1.71 కోట్లు, 'తల్లికి వందనం' ద్వారా 543 మందికి రూ. 81.40 లక్షల సంక్షేమాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు.మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ రూ. 25 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 30 లక్షలతో ఇరిగేషన్ పనులు, రూ. 28 లక్షలతో మంచినీటి పైప్లైన్ మరియు వాటర్ ప్లాంట్, రూ. 5 లక్షలతో నూతన బోర్ వెల్ ప్రారంభించామన్నారు. సీఎస్ఆర్ నిధుల కింద రూ. 27 లక్షలతో దేవాలయాలపునర్నిర్మాణం చేపట్టామన్నారు. వెలుగు పథకం ద్వారా రూ. 5.39 కోట్లు మహిళా గ్రూప్ సంఘాలకు రుణంగా ఇచ్చామనిగుర్తుచేశారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమిష్టిగా పనిచేసి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ప్రమీలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, బీజేపీ మండల అధ్యక్షులు హరిబాబు , జనసేన మండల అధ్యక్షులు మధు , తిరుముల శెట్టి కోటేశ్వరరావు, నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి,అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు,జెట్టింగ్ మిషన్ వాహనాలు ప్రారంభించిన మంత్రి నారాయణ

నెల్లూరు: సెప్టెంబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 46వ డివిజన్ జొన్నలగడ్డవారి వీధిలో రూ.28.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు.అనంతరం కార్పొరేషన్ రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన రెండు యూడీజీ జెట్టింగ్ మిషన్ వాహనాలను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లోనే రోడ్డు పనులు పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించినందుకు వ్యాపారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం

మంత్రి నారాయణ మాట్లాడుతూ రోడ్డు పనులను వేగంగాపూర్తిచేసిన అధికారులను అభినందించారు. నెల్లూరు సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

201415లో రూ.550 కోట్లతో యూడీజీ పనులు ప్రారంభించామని, మరో రూ.550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి తాగునీటి ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. 90 శాతం పూర్తయిన ఈ పనులను గత ప్రభుత్వం నిలిపివేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి పనులు



ప్రారంభించామని త్వరలో పూర్తి చేస్తామన్నారు.13వ డివిజన్లో మరో రూ.250 కోట్లతో యూడీజీ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. నెల్లూరును దోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రజలు యూడీజీ కనెక్షన్లు తీసుకుని సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమన్నారు.యూడీజీ కనెక్షన్ రుసుమును రూ.10 వేల నుంచి రూపాయికి తగ్గించినట్లు మంత్రి వివరించారు. నెలకు రూ.1,000లోపు పన్ను చెల్లించే వారికి ఉచితంగా కనెక్షన్ ఇస్తామని, రూ.2,000లోపు పన్ను చెల్లించే వారికి 50 శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. రూ.2,000కు పైగా పన్ను చెల్లించే వారు పూర్తి రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. కనెక్షన్



రుసుమును ఐదేళ్లలో పది వాయిదాల్లో చెల్లించే అవకాశం కల్పించామని చెప్పారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని రెండు లక్షల కుటుంబాలు యూడీజీ కనెక్షన్లు తీసుకోవాలని మంత్రి సూచించారు. అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలు 100 శాతం యూడీజీ వ్యవస్థతో దోమల సమస్యను నియంత్రించాయని పేర్కొన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత,డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ నాయకులు పుట్టా అజయ్, కోకు మహేంద్రరెడ్డి, సత్యనాగేశ్వరరావు, డాక్టర్ పోకల రవి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వాతాతల కళ్లలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉంది: మంత్రి నారాయణ

**- నెల్లూరులో వేడుకలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.**

**- 6వ డివిజన్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేసిన మంత్రి నారాయణ**

**- ఏటా పింఛన్ల కోసం 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం-మంత్రి నారాయణ .**

నెల్లూరు: సెప్టెంబర్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరులోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సంఘంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వేడుకలా సాగింది.రాష్ట్రయ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదు అందజేచేసారు.

వారి యోగక్షేమాలతో పాటు సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.ఒకే ఇంటికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, నారాయణ సైకిల్ అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త పాలనతో వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివెళ్లిందని విమర్శించారు.పెన్షన్ పెంచుతామని మోసం చేసిందన్నారు.పెన్షన్ ఏడాదికి 250 చొప్పున వాయిదాల పద్ధతిలో పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు



నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలతో పాటు వృద్ధులు, వితంతువుల పింఛన్లను ఒకేసారి 4,000కు, దివ్యాంగులకు 6,000కు, పూర్తి వికలాంగులకు 15,000కు, కిడ్నీ, కాలేయ వ్యాధిగ్రస్తులకు 10,000కు పెంచి క్రమం తప్పకుండా 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 62 లక్షల కుటుంబాల కోసం ఏటా 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.ఇప్పటివరకు పింఛన్ల కోసం 73,594.44 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

మనరాష్ట్రంతో పోల్చుకుంటే పొరుగు రాష్ట్రాలు సగం కూడా పింఛన్ ఇవ్వటం లేదని గుర్తుచేశాడు.

తెలంగాణలో 2016 రూపాయలు,తమిళనాడులో వెయ్యి రూపాయలు,కర్ణాటకలో 600 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారన్నారు.



సీఎం చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.

2019లో మంజూరైన వేల కోట్ల కేంద్ర నిధులకు గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో నిధులు వెనక్కి పోయి పనులు ఆగిపోయాయన్నారు. ఆ పనులన్నీ తిరిగి ప్రారంభించామన్నారు.సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్, యువనేత లోకేష్ కృషి వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, నాయకులు కొండా ప్రవీణ్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం!

**-ఎమ్మెల్యే సునీల్కుమార్ ఆదేశాలు..**

**-ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు -ఆగని మట్టి దందా?**

**-ఆధిపత్య పోరులో పోలీసుల రంగ ప్రవేశం**

**-గూడూరు శివారులో జేసీబీ, టిప్పర్లు స్వాధీనం.**

**-. ఆధిపత్య పోరుతో వెలుగులోకి అక్రమ వ్యవహారం**

**-టిడ్కో, జగనన్న లేఅవుట్ల చుట్టూ భారీగా తవ్వకా లు ప్రమాదాలు పొంచి ఉన్నాయంటున్న స్థానికులు.**

నెల్లూరు, సెప్టెంబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నియోజకవర్గంలో అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలు, తరలింపుపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్కుమార్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ మట్టి. ఇసుక. మైనింగ్.తరలింపు వ్యవహారం పూర్తిగా ఆగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్న అక్రమ తవ్వకాలపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

-ఎమ్మెల్యే ఆదేశాలతో తాళమ్మగుడి వద్ద

నిలిపివేతనియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టి తవ్వకాలు, గ్రావెల్ తరలింపులు జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీల్కుమార్ ఆదేశాలు జారీ చేశారు.ఇందులో భాగంగా గూడూరు పట్టణ శివారులోని తాళమ్మగుడి సమీపంలో కాలువ ఒడ్డున అక్రమంగా మట్టి తవ్వి లేఅవుట్కు తరలిస్తున్న వ్యవహారాన్ని అధికారులు అడ్డుకున్నట్లు తెలిసింది. అయితే ఈ చర్యల అనంతరం కూడా పట్టణ శివారులోని కొన్ని ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు, తరలింపులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి.-ఇంజినీరింగ్ కళాశాల వద్ద కలకలం

గూడూరు పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందినట్లు తెలిసింది. మట్టి తరలింపు నిర్వాహకుల మధ్య ఏర్పడిన ఆధిపత్య పోరు నేపథ్యంలోనే

ఈ సమాచారం పోలీసులకు చేరినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.సమాచారం అందుకున్న గూడూరు రూరల్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ మట్టితరలింపునకు ఉపయోగిస్తున్న జేసీబీ, టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం మరోసారిచర్చనీయాంశంగా మారింది.గ్రూపులుగా ఏర్పడి,లక్షల్లో లాభాలు?

గూడూరుపరిసరప్రాంతాల్లోకొందరువ్యక్తులుగ్రూపులుగా ఏర్పడి అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు,నిబంధనలను పక్కనబెట్టి మట్టి తవ్వకాలునిర్వహిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

మట్టి తవ్వకాలకు జేసీబీలు, టిప్పర్లను వినియోగిస్తూ పెద్ద ఎత్తున మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, దీనివల్లప్రభుత్వానికిరావాల్సినఆదాయానికినష్టంవాటిల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బావులను తలపించేలా భారీ గుంతలుమరోవైపు టిడ్కో గృహాలు, జగనన్న లేఅవుట్ప్రాంతాలసమీపంలో మట్టి తవ్వకాలు విచ్చలవిడిగాసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీగా లోతుగా తవ్వడంతో బావులను తలపించేలా గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు.

వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు చేరితే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, పశువులు ప్రమాదవశాత్తు గుంతల్లో పడే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత



నిర్వాహకులుఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులుఆరోపిస్తున్నారు.

ఆదేశాలకే సవాల్?

అక్రమమట్టితవ్వకాలను అడ్డుకోవాలని ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో కూడా ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం అధికారుల పర్యవేక్షణపైపలుప్రశ్నలు రేకెత్తిస్తోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా.. మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆధిపత్య పోరుతో బయటపడుతున్న అక్రమ దందా?మట్టి తరలింపు నిర్వాహకుల మధ్య ఏర్పడిన ఆధిపత్య పోరు కారణంగానే పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు సమాచారం ఇస్తున్నారనే చర్చ సాగుతోంది. ఈ పోటీ కారణంగా ఇప్పటివరకు తెర వెనుక ఉన్నట్లు భావిస్తున్న అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని స్థానికులు అంటున్నారు.అధికారులు ఈ వ్యవహారాన్ని కేవలం జేసీబీ,టిప్పర్లు స్వాధీనం చేసుకోవడంతోముగించకుండ, మట్టి ఎక్కడి నుంచి తవ్వుతున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి ఎంత మేర ఆదాయ నష్టం వాటిల్లింది? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

ప్రభుత్వ భూములు, కాలువలు, లేఅవుట్లు, ఇతర ప్రాంతాల్లోఅక్రమంగామట్టి,గ్రావెల్తవ్వకాలుజరుగుతున్నాయా అనే అంశంపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్, పోలీసు శాఖలు సంయుక్తంగా తనిఖీలునిర్వహించాలనిస్థానికులుడిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, భారీ గుంతలకారణంగాభవిష్యత్తులోఎలాంటిప్రమాదాలు చోటుచేసుకోకుండావాటినిపూడ్చివేయడం లేదా భద్రతా చర్యలు చేపట్టాలనికోరుతున్నారు.

# సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ ద్వేయం: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు,ఎమ్మెల్యే జూలకంటి

## హెల్త్ సెంటర్,స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 01**

విజయపురిసౌత్: మాచర్ల నియోజకవర్గ సమగ్ర అబివృద్దే కూటమి ప్రభుత్వ ద్వేయమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.మంగళవారం పలు అభివృద్ధి పనులను ఎంపీ,ఎమ్మెల్యే ప్రారంభించారు.చెంచుకాలనీ లోని ఐటిడిఎ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో రూ. 55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం కొప్పునూరు గ్రామంలో రూ. 43.60 లక్షల నిధులతో నూతన నిర్మించిన స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడమే తమ ద్వేయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారు నాయక్,డిఎంహెచ్ఓ రత్నమనోహర్, గుండాల శ్రీను,వీరాస్వామి యాదవ్,చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు,కొల్లూరి వెంకట్రామయ్య,వట్టికొండ హనుమంత రావు,బాబు, గోపినాయక్, వస్తుపూరి, శ్రీరామూర్తి,గన్నెబోయిన వెంకటేశ్వర్లు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బొల్లా వెంకటేశ్వర్లు,రాహుల్,చిరుమామిళ్ల శ్రీను,బసివిరెడ్డి,గంటా ధనుంజయ రావు,చంద్రశేఖర్, అప్పలరాజు ,బన్ను,షాజీర్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ హిమాన్షు శుక్లాకు గవర్నర్ గోల్డ్ మెడల్







**- నెల్లూరు జిల్లా ఐఆర్‌సీఎస్ శాఖ విశేష సేవలకు అరుదైన గుర్తింపు**

**- 2,097 మంది లైఫ్ మెంబర్ల నమోదు 15,747 యూనిట్ల రక్తం సేకరణ**

**నెల్లూరు, సెప్టెంబరు 1: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) నెల్లూరు జిల్లా శాఖ అందించిన విశేష సేవలు, సాధించిన ప్రగతికి గుర్తింపుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గోల్డ్ మెడల్ ను అందజేశారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఈ గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు.

నెల్లూరు జిల్లా ఐఆర్‌సీఎస్ శాఖలో మొత్తం 2,097 మంది లైఫ్ మెంబర్లు నమోదు చేసుకున్నారు. అదే కాలంలో వివిధ రక్తదాన శిబిరాల ద్వారా 15,747 యూనిట్ల రక్తాన్ని సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అందుబాటులో ఉంచడంలో జిల్లా శాఖ విశేష కృషి చేసింది. ఐఆర్‌సీఎస్ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రక్తదాన కార్యక్రమాల విస్తరణ, లైఫ్ మెంబర్ల నమోదు తదితర అంశాల్లో జిల్లా శాఖ సాధించిన ప్రగతికి గుర్తింపుగా గవర్నర్ గోల్డ్ మెడల్ లభించడం పట్ల జిల్లా అధికారులు, ఐఆర్‌సీఎస్ సభ్యులు, వాలంటీర్లు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామ శ్రేయస్సు ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 01/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో 2026-27 సంవత్సరానికి గాను గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపక ప్రణాళిక శిక్షణా కార్యక్రమం అధ్యక్షురాలు శ్రీమతి కందికట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏపీఎం సూరమ్మ మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల సభ్యుల వ్యక్తిగత హక్కులు, జీవనోపాధులు, గ్రామీణ మౌలిక వసతులు మరియు సామాజిక సేవలపై సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను గ్రామ సభలో ఆమోదించి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ద్వారా సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి సహాయం అందేలా తీర్మానం చేయాలని స్పష్టం చేశారు. ఈ సర్వే ప్రక్రియను యాప్ ద్వారా ఎలా నిర్వహించాలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీసీలు హరిబాబు, లక్ష్మి, తిలక్ మరియు గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీకి భారీ షాక్





**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, సెప్టెంబర్ 1;**

గురజాల నియోజకవర్గంలో వైసీపీని వీడి మున్సిపల్ ఛైర్మన్ జానీభాష(బడే జానీ) టీడీపీ లో చేరారు.

ఛైర్మన్‌తో పాటు ఏడుగురు కౌన్సిలర్లు కూడా చేరటం జరిగింది. అలాగే గురజాల మండలంలో వైసీపీ నుంచి టీడీపీ లోకి 200 కుటుంబాలు చేరాయి. వీరికి గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు టీడీపీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధిని చూసే వైసీపీని వీడి, తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని ఛైర్మన్, కౌన్సిలర్ లు వెల్లడించారు.

# 1000 రోజులుగా అభివృద్ధి ముఖం చూడని కేసీఆర్.. ఫామ్‌హౌస్‌లో కూర్చుని కాంగ్రెస్ పాలనను విమర్శిస్తారా



**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ సెప్టెంబర్ 01**

నాంపల్లి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి అందలేదని ఆయన విమర్శించారు. సుమారు 1000 రోజులుగా అభివృద్ధి ముఖం చూడని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శించడం విడ్డూరంగా ఉందని కత్తి రవీందర్ రెడ్డి మండిపడ్డారు.ప్రజల సమస్యలు రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన వైఫల్యాలను కేసీఆర్ గుర్తు చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంటే ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలకు దిగడం తగదన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన వైఫల్యాలను తెలంగాణ ప్రజలు మరిచిపోలేదని కేవలం విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రతి నెలా సంక్షేమానికి వేలాది కోట్లు పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- వంగల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఆనం**

**- సంగం మండలంలో సాగునీటి పనులకు రూ.8.75 కోట్లు.. రహదారులకు రూ.12 కోట్లు**

**- వంగల్లు గ్రామానికి నూతన అంగన్వాడీ కేంద్రం మంజూరు**

**- ఆలయాల అభివృద్ధితో ప్రతి గ్రామానికి ఆధ్యాత్మిక శోభ**

**- తల్లికి వందనం నుంచి స్త్రీశక్తి వరకు, సంక్షేమ పథకాలకు వేలాది కోట్లు**

**- ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి.. ప్రజలు, రైతులకు మంత్రి ఆనం సూచన**





**నెల్లూరు, సెప్టెంబర్ 1: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సంగం మండలం వంగల్లు గ్రామంలో మంగళవారం పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేయడంతో పాటు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి నెలా 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 61,92,522 మంది లబ్ధిదారులకు రూ.2,694 కోట్ల పింఛన్ మొత్తాన్ని వారి ఇళ్ల వద్దే అందిస్తున్నామని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 2,87,970 మంది లబ్ధిదారులకు రూ.126 కోట్ల 14 లక్షల 96 వేల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 36,010 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్ల 97 లక్షల 7 వేల 500, సంగం మండలంలో 6,394 మందికి రూ.2 కోట్ల 79 లక్షల 36 వేల 500, వంగల్లు గ్రామంలో 431 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 4 వేల పింఛన్ మొత్తాన్ని అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**ఆధ్యాత్మిక అభివృద్ధికి పెద్దపీట**

ఆత్మకూరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి, నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి ఆనం తెలిపారు. వంగల్లు గ్రామంలోని పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.40 లక్షలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. సంగం మండలంలో ఇప్పటివరకు 51 దేవాలయాల నిర్మాణానికి రూ.7 కోట్ల 42 లక్షల 30 వేల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గవ్యాప్తంగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 110 ఆలయాల నిర్మాణానికి రూ.40 కోట్ల 20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రభుత్వ నిధులతో నిర్మించే మరో 29 ఆలయాలకు రూ.33 కోట్ల 40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ధూపదీప నైవేద్యాల కోసం నియోజకవర్గంలోని 142 ఆలయాలకు రూ.14 లక్షల 20 వేల నిధులు అందించినట్లు వివరించారు.

**సాగునీటి పనులకు రూ.8.75 కోట్లు.. రహదారులకు రూ.12 కోట్లు**

సంగం మండలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి దాదాపు 120 పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.8 కోట్ల 75 లక్షల విలువైన పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

మండలంలో సుమారు రూ.12 కోట్లతో రహదారి పనులు మంజూరయ్యాయని, కొన్ని పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. వంగల్లు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజలు విజ్ఞప్తి చేయడంతో రూ.75 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

వంగల్లు గ్రామానికి నూతన అంగన్వాడీ కేంద్రం

వంగల్లు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి ఆనం సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరిన విషయాన్ని గుర్తించి నూతన భవన నిర్మాణానికి రూ.18 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు.

చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని పౌష్టికాహారం పొందాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.

తల్లికి వందనం నుంచి స్త్రీశక్తి వరకు, సంక్షేమ పథకాలకు వేలాది కోట్లు

ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని మంత్రి ఆనం తెలిపారు.

ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం గ్యాస్ పథకం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది రూపాయలను ప్రజలకు అందిస్తూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

రాబోయే ఆరు నెలల పాటు ప్రజలు, రైతులు అత్యంత జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు అవసరమని తెలిపారు.

ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని, తాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. పంటలకు అవసరమైన నీటిని దశలవారీగా వినియోగిస్తూ నీటి వృథాను నివారించాలని సూచించారు. ధాన్యాన్ని కూడా అత్యంత జాగ్రత్తగా వాడుకోవాలని, ప్రతి ఇంట్లో కూడా కొంతమేర ధాన్యం నిల్వలు మన అవసరాలకు ఉపయోగపడేలా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పశువులకు తాగునీరు, మేత విషయంలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనించాలని మంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సాగునీటి ఇబ్బందులు, ఆహార కొరత వంటి పరిస్థితులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజా కుమారి, ఆర్డీవో పావని, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ ఉద్యోగులకు ఘన సన్మానం





**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 1 సెప్టెంబర్**

రాణిగంజ్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు రిటైర్మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఎండీ షబ్బీర్ భాషా, ఏడీసీ ఎన్. బాబు, ఏడీసీ బిక్షపతి (డ్రైవర్)లను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.

ఈ కార్యక్రమానికి రాణిగంజ్ డిపో డీఎం రవీందర్, సీఐ ఎండీ ఆలీ, టూ డిపో సీఐ రాజశేఖర్, ఎంఎఫ్ సునీత తదితరులు హాజరయ్యారు.ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ ఎన్. శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రేణుక, డిప్యూటీ వర్కింగ్ ప్రెసిడెంట్ (మహిళా విభాగం) తేజ, సాయి లీల,ట్రెజరర్ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు రేణుక ప్రసంగిస్తూ రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను కొనియాడారు. డీఎం రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగుల పనితీరును ప్రశంసించారు. ముఖ్యంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉద్యోగులు అందించిన సహకారం, విధుల్లో చూపిన అంకితభావాన్ని ఆయన అభినందించారు.

రిటైర్మెంట్ అనంతరం ఉద్యోగులు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


# గంగమ్మ గుడి స్థలంపై వివాదాలు వద్దు..: రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా,



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 1:**

ఒంటిమిట్ట గ్రామం నడిబొడ్డులో ఉన్న శ్రీ గంగమ్మ దేవత ఆలయ నిర్మాణానికి అలాగే ఒంటిమిట్ట బజారు వీధిలో సాయిబాబా దేవాలయం నిర్మాణానికి ఖాళీగా ఉన్న గ్రామ కంఠం భూమిని ఐదైదు సెంట్లు చొప్పున కేటాయించాలని 2004లో అప్పటి ఎమ్మెల్యే కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు పసుపులేటి బ్రహ్మయ్య హాజరైన ఒంటిమిట్ట గ్రామపంచాయతీ గ్రామసభ లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ మండల సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య అన్నారు. మంగళవారం ఒంటిమిట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య పామూరు సుబ్రమణ్యం లతో కలసి మాట్లాడడం జరిగింది. 2004 లోనే కాకుండా 2014లో కూడా ఒంటిమిట్ట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎలాంటి అనుమతులు లేకుండా సాయిబాబా గుడి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించేందుకు అప్పటి కాంగ్రెస్ నాయకులు కొందరు ప్రయత్నించగా, ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు మోదుగుల పెంచలయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి నిలుపుదల చేయడం జరిగిందన్నారు. తదుపరి 2014లో కూడా గంగమ్మ దేవాలయం కు పంచాయతీ గ్రామసభ కేటాయించిన గ్రామ కంఠం భూమిలో అక్రమంగా రేకుల షెడ్డు నిర్మించగా దాన్ని గ్రామస్తులందరూ తొలగించడం జరిగిందన్నారు. దేవుళ్ళ కోసం దేవతల కోసం గ్రామసభ ఆమోదించిన స్థలాల్లో దేవాలయాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వైయస్సార్ నాయకులు, వ్యవహార శైలిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి కి ఫిర్యాదు చేయగా, డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఎమ్మార్వో, ఎండిఓ పంచాయతీరాజ్ ఏఈ లతో కూడిన త్రిసభ్య కమిటీ శ్రీ గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేవని నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను జిల్లా కలెక్టర్ వెంటనే ఆమోదించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా కొందరు శ్రీ గంగమ్మ గుడి దేవత నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే మరి కొందరు గుడి సమస్యను రాజకీయం చేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. కచ్చితంగా గ్రామ పెద్దల అనుమతితో గంగమ్మ గుడి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందని వారు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని గంగమ్మ గుడి దేవత కు గ్రామసభ కేటాయించిన స్థలంపై తక్షణం చర్య తీసుకోవాలని వారుజిల్లా కలెక్టర్ కు వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# వైయస్సార్ వర్ధంతిని జయప్రదం చేయండి



**జనసముద్రం న్యూస్ అమడగూరు 01/09/2026**

సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీమాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు అమడగూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి కార్యక్రమానికి వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వైఎస్ఆర్ అభిమానులు వైయస్సార్ శ్రేయోభిలాషులు మహిళలు ప్రతి ఒక్కరూ ప్రజల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం అమడగూరు మండలం బస్టాండ్ సర్కిల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ తనకంటూ జయప్ప పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాని జయప్రదం చేయాలని వైయస్సార్ పార్టీ అభిమానులను ప్రజలను కార్యకర్తలను అవమానిస్తూ నామాన్ని తెలియజేశారు

# కాటవరంలో 'పొలం పిలుస్తోంది'





**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 01/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని కాటవరం గ్రామంలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కోరుకొండ ఏడీఏ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతులు సెప్టెంబర్ 15 లోగా ఈ-క్రాప్‌లో తమ పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల్లో పురుగులు, తెగుళ్లను ఆరంభంలోనే గుర్తించి, అధికారుల సలహాల మేరకు తగిన మోతాదులో మందులు వాడాలన్నారు.

మండల వ్యవసాయాధికారి ఎ.గౌరీదేవి మాట్లాడుతూ ఏపీఐఎమ్ఎస్ వ్యవస్థ ద్వారా ఎరువులను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, రైతులు అవసరానికి మించి వాడకూడదని తెలిపారు.

అనంతరం గ్రామంలో నిర్వహించిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా బ్రోమాడయోలిన్ ఎర మందును తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం పంప్ హౌస్ వద్ద రైతుల ఆందోళన





**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 01/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ వద్ద నిర్వాసిత రైతులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తమ భూములకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎత్తిపోతల పంపులను నిలిపివేశారు. నష్టపరిహారం చెల్లించేందుకు గతంలో అధికారులకు 45 రోజుల గడువు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన తమకు పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పరిహారం చెల్లించాలని, లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.

# జోగంపేటలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 1**



అల్లూరి జిల్లా కొయ్యురు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం పంచాయతీ పరిధిలోని జోగంపేట గ్రామంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అరకు పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి, కొయ్యూరు ఐటీడీపీ ఇన్‌చార్జ్ కురుజు శ్రీనుబాబు ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో పీసా కార్యదర్శి లోత రమణ, నొక్కు వెంకటేశ్వర్లు, కామేశ్వరరావుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భోజనం సరఫరా లో ఎటువంటి లోపాలు ఉండకూడదు

## ఎమ్మెల్యే విజయశ్రీ



**నెల్లూరు, సెప్టెంబర్ 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి నాణ్యత లోపాలు రాకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన ఆహార పదార్థాల సుచి, శుభ్రతను పరిశీలించారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి, వాటిని పరిష్కరిస్తానని సూచించారు. పాఠశాల గదులు, టాయిలెట్స్, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి, ఉన్నత చదువులకు వెళ్లేలా విద్యా బోధన చేస్తూ, ప్రోత్సాహం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రఫీ, పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 1:**





మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. సెప్టెంబర్ నెల తాలూకా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 10వ వార్డు లో మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో 10వ వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ బాషా, టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జలంతోనే జీవనం సాధ్యం..!



- అభివృద్ధే కూటమి ప్రభుత్వ నినాదం..!
- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- పిన్నెల్లీ ఇకనైనా బుద్ధి మార్చుకో..!
- 24 గంటలు తాగునీరివ్వడమే లక్ష్యం..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి
- అమృత్ 2.0 పైలాన్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్ , పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 01**

జలంతోనే జీవనం సాధ్యపడుతుంది, అందుకు తగిన రీతిగా సాగు తాగు నీటి ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. మంగళవారం మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ స్కీం 2.0, యూఐడిఎఫ్ దాదాపు 153.47 కోట్ల నిధులతో తాగునీటి అవసరాల కోసం నిర్మిస్తున్న వాటర్ గ్రిడ్ కు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి స్థానిక మెయిన్ రోడ్ లోని శ్రీనివాస మహల్ సెంటర్ నందు శంకుస్థాపన చేసి, పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ రానున్న కాలంలో దాదాపు 15,374 కుళాయిలు ద్వారా ప్రజలకు శుద్ధ జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ. 47 కోట్లతో పట్టణంలో డ్రైనేజీ,రోడ్లను ఆధునికరిస్తున్నామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని, జాతీయస్థాయిలో అవార్డులు అందుకోవటం ప్రశంసనీయమన్నారు. వెనుకబడిన మాచర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ నెలలోనే వరికపూడిశెలకు సంబంధించి మరికొన్ని అనుమతులకు నివేదికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి నినాదంతో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ.., గతంలో ఎన్నడూ చూడని మంచి పనులకు శ్రీకారం చుడుతున్నామని ఎంపీ వివరించారు.

పిన్నెల్లీ ఇకనైనా బుద్ధి మార్చుకో- ఎమ్మెల్యే జూలకంటి

పిన్నెల్లీ ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకుంటారని మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. వరికిపూడిశెలపై అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకునేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూటకపు హామీలతో ఐదేళ్లు కాలయాపన చేసి.., నువ్వు చేసిన మోసానికి ప్రజలు బాగా బుద్ధి చెప్పారని మండిపడ్డారు. ప్రాజెక్టు రావలసిన కొన్ని అనుమతులు రాగానే పనులు కచ్చితంగా ప్రారంభించి, సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. అలానే ప్రజలు ఒక్క ఓటుతో రాష్ట్ర రూపురేఖలు మారాయన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు పరుగులు పెడుతున్నాయని, సంక్షేమం, అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. 500 ఎకరాల్లో టెక్స్ టైల్ పార్క్ ను పట్లవీడు వద్ద ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. టిడ్కో ఇల్లు పాడుబెట్టిన వైసీపీ నాయకులకు చెంప చెల్లుమనిపించేలా వచ్చే దసరా పండుగకు మరమ్మత్తులు పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సాగునీటి పంపిణీ సంఘం చైర్మన్ పంగులూరి అంజయ్య, సొసైటీ అధ్యక్షులు కుర్రి శివారెడ్డి, మార్కెట్ మార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ధారు నాయక్, యెనుముల కేశవ రెడ్డి, కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, పోలూరి నరసింహారావు, అన్వర్, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# 46 రోజుల 'ఉన్నతి' శిక్షణ విజయవంతంగా ముగింపు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 1**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మర్రిపాలెంలో జూలై 8న ప్రారంభమైన 46 రోజుల 'ఉన్నతి' (Unnati) శిక్షణా కార్యక్రమం ఆగస్టు 31తో విజయవంతంగా ముగిసింది.

కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణ ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై. వెంకట లక్ష్మి మాట్లాడుతూ.. సమయపాలన, ఒత్తిడి నిర్వహణ, ఆర్థిక నిర్వహణ, బాధ్యత వంటి కీలక అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు.





బెంగళూరుకు చెందిన ఉన్నతి సంస్థ చేంజ్ మేకర్, ట్రైనర్ ఇందుపురి సరిత విద్యార్థినులకు శిక్షణ అందించారు.

ఆమెఆధ్వర్యంలోUNXTకార్యక్రమాన్నినిర్వహించారు. శిక్షణలో భాగంగా ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, రెజ్యూమ్ తయారీ, ఈ-మెయిల్ వినియోగం, అపరిచితులతో మాట్లాడే విధానం వంటి అంశాలతో పాటు డిబేట్లు, పబ్లిక్ స్పీకింగ్, రోల్‌ప్లేలు, వివిధ ప్రాక్టికల్ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ శిక్షణతో విద్యార్థినుల్లో స్టేజ్ ఫియర్ తగ్గి, ధైర్యంగా మాట్లాడే సామర్థ్యం పెరిగిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. అలాగే సమయ విలువ, శ్రమకు గౌరవం, ఒత్తిడి నిర్వహణ, డబ్బు నిర్వహణ, 'ప్లేట్ ఆఫ్ రైస్', ఈ-న్యూస్ పేపర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉన్నతి శిక్షణ తమ వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని విద్యార్థినులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉన్నతి సంస్థ, ట్రైనర్ ఇందుపురి సరిత, స్పాన్సర్లకు ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై. వెంకట్ లక్ష్మి, కోఆర్డినేటర్ డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ స్వరాజ్యం-సర్వజన సమ్మేళన పాదయాత్రను విజయవంతం చేద్దాం





- ద్వారకాతిరుమల మండల కూటమి సమావేశంలో నిర్ణయం
- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ఈనెల 5న పాదయాత్ర

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 1 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండల కూటమి సమావేశం మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం మారంపల్లిలోని ఆయన నివాసంలో జరిగింది.

ఈ సమావేశంలో ఈ నెల 5వ తేదీన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నల్లజర్ల నుండి ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు నిర్వహించనున్న 'గ్రామ స్వరాజ్యం-సర్వజన సమ్మేళన పాదయాత్ర'ను విజయవంతం చేయడంపై చర్చించారు. ఈ పాదయాత్రలో ద్వారకాతిరుమల మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని కూటమి బలాన్ని చాటాలని నిర్ణయించారు. మారంపల్లి గ్రామం నుండి ద్వారకాతిరుమల దేవస్థానం వరకు ప్రతీ ఒక్కరూ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి అడుగులు కలపాలని పిలుపునిచ్చారు. మండలంలో పాదయాత్ర సాగే మార్గంపై స్పష్టతనిచ్చారు. మారంపల్లి, రాజుపాలెం, పావులూరు వారి గూడెం, తిరుమల పాలెం, గొల్లగూడెం, తిమ్మాపురం మీదుగా ద్వారకాతిరుమల వరకు ఈ యాత్ర సాగనుంది. దారి పొడవునా అన్ని గ్రామాలలో ఘన స్వాగత ఏర్పాట్లు చేయాలని, గ్రామస్తులందరూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆయన సంకల్పానికి సంఘీభావం తెలపాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు చిలక వీరస్వామి, జనసేన మండల అధ్యక్షులు దాకరపు నరసింహమూర్తి, జడ్పీటీసీ శామ్యూల్, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ సొసైటీ చైర్మన్లు మాసిరెడ్డి హరిబాబు, అక్కిసెట్టి సుధాకర్, అద్దంకి శేఖర్, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిరు పేదలకు మెయిల్ క్రిష్ణారెడ్డి మందుల పంపిణీ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.01.**

మండలంలోని డోకిపర్రులోని నిరుపేద కుటుంబాల్లో వివిధ రుగ్మతలతో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు డోకిపర్రు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఈ మందుల సహాయం చేస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పి4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ కంపెనీ సహకారంతో ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బంగారు మిత్రలు పాల్గొని కుటుంబ సభ్యులకు మందులను అందజేశారు.





ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ ఆరోగ్య అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా మెయిల్ క్రిష్ణారెడ్డి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వేనోళ్ల కొనియాడబడుతుంది.

## గుడివాడ 8వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ....

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- లబ్ధిదారులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే రాము....**
**- అందరి మంచి కోసం కష్టపడుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ప్రజలంతా అండగా నిలవాలి....**
**- ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము...**
**- సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాం: రాము**
**- పేదలకు నెలవారీ భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్...**
**- పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట....**
**- గుడివాడ పట్టణ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు...**
**- పట్టణంలోని ప్రతి వీధిలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు...**



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.01.**

"పేదల సంక్షేమం, గుడివాడ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటికే అందిస్తున్నాం.. త్వరలో రూ.50 కోట్లతో గుడివాడలోని ప్రతి వీధిలో రోడ్ల అభివృద్ధి చేపడతాం" అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 8వ వార్డు పెద్ద వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. పింఛన్ పంపిణీలో భాగంగా ప్రతి లబ్ధిదారుడిని ఆత్మీయంగా పలకరిస్తూ 'నమస్తే.. బాగున్నారా..' అంటూవారియోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాము సరదాగా మాట్లాడుతూ ఆత్మీయతను పంచుకోవడంతో ఆయా ప్రాంతాల్లో నవ్వులు పూశాయి. అదే సమయంలో తమకు ఉన్న సమస్యలను పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే రాముకు ప్రజలు తమ దీవెనలు అందించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ ద్వారా పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. పింఛన్ కోసం లబ్ధిదారులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి వద్దకే నగదు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ అంటే పేదలకు నెలవారీ భరోసా అని ఎమ్మెల్యే రాము అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంక్షేమపథకాలఅమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, అవినీతికి తావులేకుండా ప్రతి పైసా నేరుగా లబ్ధిదారుడి చేతికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ప్రజలంతా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**గుడివాడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.....**

గుడివాడ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. పట్టణంలోని ప్రతి వీధిలో మెరుగైన రహదారులు ఉండేలా ఇప్పటికే అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు.

త్వరలోనే గుడివాడ పట్టణంలో రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని వెల్లడించారు.

ప్రజల రోజువారీ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల అభివృద్ధి ప్రణాళికను రూపొందించామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని అవసరమైన ప్రతి ప్రాంతానికి రహదారి సౌకర్యం కల్పించి, ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చినప్పుడు కాళ్లకు మట్టి అంటకుండా మెరుగైన రోడ్లపై ప్రయాణించే పరిస్థితి కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

గుడివాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళున్నామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, సయ్యద్ జబీన్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, షేక్ జానీ, జనసేన నాయకులు పులపా మహేష్, 8వ వార్డు నాయకులు ఆర్నెపల్లి పాండు, వడ్డాది నాగరాజు, చీకటి శేషు, శారద, తాడికొండ వెంకట్రావు, చైతన్యకుమార్, పుల్లారావు, మహేష్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అనిల్ ఆరోపణలు నిరాధారం. రూప్ కుమార్ యాదవ్

**- ప్రతీ మాటకూ నా దగ్గర ఆధారాలు ఉన్నాయి**
**- చైనా పర్యటనలో ఎలాంటి దేశద్రోహం లేదు..**
**- ఇండియన్ ఎంబసీ చెప్పాకే సినోమాకు వెళ్లాం**
**- 1,000 కోట్ల ప్రాజెక్ట్ నెల్లూరు యువత కోసమే.. వేమిరెడ్డి లేఖ వెనుక అసలు నిజం ఇది**
**- చైనీస్ వ్యాపారి డౌ కొత్త కాదు.. 2019 వైసిపి హయాంలోనే దగదర్తి సజ్జలో స్థలం ఇచ్చారు**
**- వేమిరెడ్డికి వచ్చిన నష్టమేమీ లేదు.. పొలిటికల్ డ్రామాల వల్ల నష్టపోయింది నెల్లూరు నిరుద్యోగులే**
**- ఎన్నికల వేళ కుట్రలు ఆపండి.. అనిల్ కుమార్ ఆరోపణలపై చట్టబద్ధంగానే తేల్చుకుంటాం**
**- పదవీకాలం ముగుస్తుందనే సస్పెన్షన్ డ్రామాలు..**
**- నాపై చేస్తున్న రాజకీయ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు**



**నెల్లూరు, సెప్టెంబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యక్తిగత, నిరాధారమైన ఆరోపణలను నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణల వెనుక ఉన్న నిజానిజాలను ప్రజలకు, మీడియాకు స్పష్టంగా వివరించడానికే మంగళవారంప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నెల్లూరు జిల్లాలో 1,000 కోట్ల భారీ పెట్టుబడితో ఫేజ్-1, ఫేజ్-2 పద్ధతిలో హై ప్యూరిటీ క్వార్ట్జ్ శాండ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతోనే చైనీస్ వ్యాపారి డౌకు వీసా ఇవ్వాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిసెంబర్ 30, 2024న కేంద్ర విదేశాంగ శాఖ మంత్రికి లేఖ రాసిన మాట వాస్తవమని రూప్ కుమార్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు చైనాకు ఎగుమతి అవుతున్న ముడి సరుకును ఇక్కడే ప్రాసెస్ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయంతో పాటు స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందనే ఎంపీ లేఖ రాశారని తెలిపారు.

భారతదేశంలో లేని ఈ కొత్త సాంకేతికతపై అధ్యయనం చేయడానికి ఎంపీ సూచన మేరకే తాను, హైదరాబాద్, ఢిల్లీకి చెందిన నలుగురం కలిసి చైనా పర్యటనకు వెళ్లామని వివరించారు. బీజింగ్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులను కలిసి వారి సలహాలు, సూచనల మేరకే సినోమా అనే చైనా ప్రభుత్వ భాగస్వామ్య కంపెనీని సందర్శించి కేవలం ప్రెజెంటేషన్ మాత్రమే చూశామని, అంతేతప్ప ఎలాంటి దేశద్రోహానికి పాల్పడలేదని కుండబద్దలు కొట్టారు,చైనీస్ వ్యాపారి డౌ గడిచిన 26 సంవత్సరాలుగా భారతదేశంలో చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నాడని, చైనాకు గ్రాఫైట్, గ్రానైట్ దిగుమతి చేసుకునే ప్రముఖుల్లో ఆయన ఒకరని వెల్లడించారు. 2019 నవంబర్‌లోనే (వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో) కావలి-నెల్లూరు మధ్య ఉన్న దగదర్తి సజ్జో ఏపీఐఐసీ ద్వారా భూమి కొనుగోలు చేసి ఫ్యాక్టరీ పెట్టాడని, ఎంపీ వేమిరెడ్డి లేఖ వల్ల ఆయన కొత్తగా ఏమీ రాలేదని ఆధారాలతో సహా విడమరిచి చెప్పారు.

అనవసరమైన రాజకీయ ఆరోపణల వల్ల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏడాది క్రితమే ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారని గుర్తుచేశారు. దీనివల్ల వేమిరెడ్డికి వచ్చిన నష్టమేమీ లేదని, వేలాది మంది నెల్లూరు నిరుద్యోగ యువతే ఉపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు..

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న తరుణంలోనే కుట్రపూరితంగా ఈ అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నవంబర్‌తో డిప్యూటీ మేయర్‌గా తన పదవీకాలం ముగుస్తుండటంతో, తక్షణమే తనను సస్పెండ్ చేయాలని లేదా బర్తరఫ్ చేయాలని అనిల్ కోరడం వెనుక ఉన్న దిగజారుడు రాజకీయాన్ని నెల్లూరు ప్రజలు గమనించాలని కోరారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ చేసిన ప్రతీ నిరాధార ఆరోపణపై రాబోయే రోజుల్లో చట్టబద్ధంగా, న్యాయబద్ధంగానే పోరాటం చేస్తామని రూప్ కుమార్ యాదవ్ హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాల్సిందే

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.01.**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓఎండీఇమ్రాన్అధ్యక్షతనవి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. పనుల డిమాండ్ పెంపు, పనుల ప్రణాళిక మరియు అమలుపై మండల సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇమ్రాన్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి పని కల్పించే దిశగా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల వారీగా పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన చోట కొత్త పనులను గుర్తించి వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల అమలులో నాణ్యత, హాజరు నమోదు, పనుల పురోగతిని పెంచాలన్న ఆయన పనులను పరిశీలించాలని తెలిపారు. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పరస్పర సమన్వయంతో ఉండాలని కోరారు. ఏపీఓ నత్తా స్ఫూర్తి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



## 95వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 1;**

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. 95వ బూత్ పరిధిలో సెప్టెంబర్ నెల తాలూకా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో 95వ బూత్ ఇంచార్జ్ ఉప్పుతోళ్ల చెన్నకేశవులు సచివాలయం సిబ్బంది తో కలిసి పాల్గొని అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.



## నరసాపురం నియోజకవర్గానికి సమర్థుడైన నోడల్ అధికారి రాబోతున్నారా.?

**- నరసాపురం నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ పనితీరు సరిగా లేదు**
**- మొగల్తూరు ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు,**
**- సమర్థుడైన అధికారిని నియమించాలి జిల్లా కలెక్టర్కు సీఎం చంద్రబాబు సూచన**




**నరసాపురం సెప్టెంబర్ 01 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేలా సమర్థుడైన అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం జరిగిన ప్రజా వేదికలో తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు సూచించినట్లు సమాచారం. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించేలా నోడల్ అధికారిని నియమించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. మొగల్తూరు పర్యటన సందర్భంగా అధికారులతో జరిగిన సమీక్షలో నియోజకవర్గానికి సంబంధించిన అంశాలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, అధికారుల మధ్య సమన్వయం, అభివృద్ధి పనుల పర్యవేక్షణకు నోడల్ అధికారి కీలకంగా వ్యవహరించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. దీంతో నరసాపురం నియోజకవర్గానికి త్వరలో సమర్థుడైన అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించే అవకాశం ఉందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఎస్సై గోపాలకృష్ణ మలక వారి పల్లి ప్రజలకుఅవగాహన సదస్సు



**జనసముద్రం న్యూస్ అమడగూరు 01/09/2026**

సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలం తుమ్మల పంచాయతీ మల్కావారి పల్లిలో ఆమడగూరు మండల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు యువకులకు ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఐకమక్యంతో కలిసి మెలిసి అన్నదమ్ముల వలె ఉండాలి అదేవిధంగా యువకులు మత్తు పానీయాలు సేవించరాదు చెడు అలవాటులకు దూరం ఉండి ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మన తోటి ఫ్రెండ్స్ మనకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు నిలబెడతారని ఆశిస్తున్నాను . అదేవిధంగా మైనర్ బాలికలపై ర్యాగింగ్ మహిళలను వేధించడం వెంట పడడం వారిని దుష్ప్రచార మాటలు అనుచిత వ్యాఖ్యలు ఇలాంటి వి పల్లెల్లో ఉండకూడదని సస్యశ్యామలంగా ఉండాల్సిన పల్లె టూరును గ్రామం పేరు చెబితే చెడు గ్రామం నుంచి కూడదు అనిమంచి పేరు రావాలని ఐక్యమత్యంతో ఉండాలని ఎస్సై గోపాలకృష్ణ మాట్లాడారు అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాల్లో యువకులు గలాటాలకు పాల్పడితే కఠినమైన చర్యలు పోలీసు వారు తీసుకుంటారని అలాంటి సంఘటనలు రాకుండా మంచి వాతావరణంలో యువకులు మేల్కొల్పాలని ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ వారి సిబ్బంది చంద్ర ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు

## మారంపల్లి - తిరుమలపాలెం రోడ్డు కష్టాలు తీరినట్లే.

### దశాబ్దాల కల సాకారం.. రూ. 6.07 కోట్లతో రోడ్డు పనులకు భూమిపూజ

**జన సముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/సెప్టెంబరు1 /ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండలంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన రహదారి సమస్యకు పరిష్కారం లభించింది.మారంపల్లి నుంచి తిరుమలపాలెం అడ్డరోడ్డు వరకు 10 కి.మీ మేర ధ్వంసమైన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక చొరవతో రూ. 6.07 కోట్లు మంజూరు చేయించారు. సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం మారంపల్లిలో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. భారీ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మండలం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, తెలుగు యువత అధ్యక్షుడు పాతూరి సహృదయ, నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, చిలుకూరి విశ్వేశ్వరరావు, నాదెళ్ల సురేంద్రనాథ్, నాదెళ్ల వేణు, దేవరపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



**మారంపల్లి- తిరుమల పాలెం రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మండల టిడిపి అధ్యక్షులు లంకా సత్యనారాయణ, నాయకులు.**

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పేద కుటుంబాలకు ఆసరా: కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 1;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయి అని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు.

కారంపూడి మండలంలోని గ్రామ పంచాయతీల్లో సచివాలయ ఉద్యోగులు బుధవారం ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో సెప్టెంబర్ నెల తాలూకా అందజేసిన పింఛన్ల పంపిణీలో బాలకృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4000/- పింఛన్ లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా పింఛన్ల పంపిణీ

**జనసముద్రం న్యూస్ , సెప్టెంబర్.01.**
**గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.**

మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం నుంచి విజయవంతంగా కొనసాగింది. పెన్షన్లు విజయవంతంగా పంపిణీ చేయడం జరిగింది. మిగిలిన లబ్ధిదారులకు కూడా పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో పెన్షన్ అందించేలా అన్ని గ్రామాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# మొగల్తూరులో టీడీపీ కేడర్ సమావేశం






**- టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక**
**- చిత్తశుద్ధితో పనిచేయాలి సీఎం చంద్రబాబు**
**- కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ**

మొగల్తూరు సెప్టెంబర్ 01 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో నిర్వహించిన టీడీపీ కేడర్ సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను ప్రభుత్వం, పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తలు పదవులు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని సీఎం అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీకి కార్యకర్తలే అసలైన బలమని, వారి కష్టంతోనే పార్టీ ఎన్నో విజయాలు సాధించిందని చంద్రబాబు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు.
సీఎం ప్రసంగంతో కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. సమావేశంలోస్థానికటీడీపీనాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం..

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.01.

జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి గుమ్మా రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పాఠశాలల్లో పని చేస్తున్న వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరచడంపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవడం, ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడడం, పాఠశాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహించడం వంటి అంశాలపై వాలంటీర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు అందించారు. అలాగే విద్యార్థుల హాజరు, విద్యా పురోగతి, పాఠశాలలో వారి భాగస్వామ్యం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారించాలని వాలంటీర్లకు సూచించారు. ప్రతి వాలంటీర్ తనకు కేటాయించిన విద్యార్థుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, వారి



విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు అందుబాటులో లేని కారణంగా, వారి తరఫున కార్యాలయ సిబ్బంది లలిత, అనూష పాల్గొన్నారు . ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రమేష్ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో కొనసాగుతూ, విద్యలో వెనుకబడిన పిల్లలు కూడా మిగతా విద్యార్థులతో సమానంగా అభ్యసించేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాలంటీర్లు పాఠశాలలతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని సూచించారు.

# పాన్ షాపు యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన కీసర పోలీసులు.





కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

కీసర పోలీస్ స్టేషన్ లో పాన్ షాపులు, కిరాణా దుకాణాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని కీసర పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులకు చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.
ప్రత్యేకంగా 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలకు పొగాకు, సిగరెట్లు, ఇతర నిషేధిత ఉత్పత్తులను విక్రయించరాదని సూచించారు. అలాగే చట్టవిరుద్ధమైన, నిషేధిత ఉత్పత్తులను విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
దుకాణాల పరిసరాల్లో మాదకద్రవ్యాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు అవకాశం కల్పించరాదని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వ్యాపారం నిర్వహించాలని పోలీసులు తెలిపారు.
నిబంధనలు ఉల్లంఘించి మైనర్లకు నిషేధిత వస్తువులు విక్రయించినా, అక్రమ లేదా నిషేధిత ఉత్పత్తులను విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.
సమాజంలో ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాలు, పొగాకు మరియు ఇతర హానికరమైన పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కీసర పోలీసులు కోరారు.

# ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం:-ఎస్ఐ బాలకృష్ణ



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 01: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వావిల్ కోల్,రుద్రాయ గూడెం గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు రుద్రాయ గూడెం వాసి దొంతినేని వెంకటేశ్వరరావు 2.50 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిండి ఎస్సై సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ నేరాల చేదన,నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఆయనకు ఎస్సై తో పాటు సర్పంచ్,గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుడివాడలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష...నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులతో ప్రజా వేదికలో భేటీ..

**- ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల కోసం... భీమవరం, మచిలీపట్నం రైల్వే గేట్లు తాత్కాలిక మూసివేత...**
**- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు...**
**- సర్వీస్ రోడ్లు సిద్ధం చేయాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాము....**
**- డిసెంబర్ నాటికి భీమవరం ఫ్లైఓవర్ ఒకవైపు సర్వీస్ అందుబాటులోకి తెస్తాం: ఎమ్మెల్యే రాము**
**- కలెక్టర్ అనుమతులు రాగానే బైపాస్‌లో అడ్డంకులు తొలగింపు:అధికారుల వెల్లడి**
**- డబుల్ లైన్ తర్వాత గూడ్స్ రైళ్లు పెరగడంతో ట్రాఫిక్ కష్టాలు...ఫ్లైఓవర్లతోనే శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే**
**- సుదీర్ఘంగా ఉన్న రైల్వే ప్రక్రియలు వేగవంతానికి ఎంపీ బాలసౌరి సహకారంతో కృషి చేస్తున్నాం....**
**- ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి...ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు**





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.01.

గుడివాడ పట్టణంలో రైల్వే గేట్ల వద్ద చేపట్టబోతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం ప్రజా వేదిక కార్యాలయంలో నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్ శాఖల అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే.. ఫ్లైఓవర్ పనుల పురోగతి, ట్రాఫిక్ మళ్లింపు, సర్వీస్ రోడ్ల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.
జిల్లా కలెక్టర్ నుంచి అవసరమైన అనుమతులు వచ్చినవెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని నేషనల్ హైవే డీఈ సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ కామేశ్వరరావు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. మచిలీపట్నం గేటు వద్ద సుమారు 70 మీటర్ల మేర నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండటంతో కొంతకాలం రైల్వే గేటును మూసివేయాల్సిన పరిస్థితి ఉంటుందని అధికారులు వివరించారు.
గేటు మూసివేత సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించేలా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడుతున్నట్లు గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పూడి నాగరాజు వివరించారు.
అదేవిధంగా ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే భీమవరం బైపాస్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే ముందు నుంచే అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాము.. భీమవరం గేటు వద్ద నిర్మాణ పనులు ప్రారంభించేలోపే సర్వీస్ రోడ్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.
రైల్వే, మున్సిపల్, పోలీస్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, సర్వీస్ రోడ్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.
కలెక్టర్ అనుమతులు వచ్చిన వెంటనే బైపాస్ రోడ్డులో అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని నేషనల్ హైవే అధికారులు తెలిపారు. రైల్వే ఉన్నతాధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని, ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన గడ్డర్ల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు కూడా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. డిసెంబర్ నాటికి ఫ్లే ఓవర్ బ్రిడ్జి ఒక వైపు సర్వీస్ అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ల పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రైల్వే శాఖకు సంబంధించిన ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగడం,నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఆలస్యం కావడంతో పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు.
భీమవరం వైపు ఫ్లైఓవర్ సేవలు డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సర్వీస్ రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.
అలాగే బంటుమిల్లి రోడ్డు వైపు బైపాస్‌లో చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.
డబుల్ లైన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమవరం రైల్వే గేటు మీదుగా గూడ్స్ రైళ్ల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, దీంతో రైల్వే గేటు వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాము తెలిపారు. తరచూ గేట్లు మూసివేయడం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు ఫ్లైఓవర్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.
ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిర్మాణపనులతోపాటు ప్రత్యామ్నాయ రహదారులను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
గుడివాడ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, రైల్వే గేట్ల వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.
రైల్వే శాఖకు సంబంధించిన ప్రక్రియలు కూడా వేగవంతం అయ్యేలా ఎంపీ వల్లభనేని బాలసౌరి సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల అభివృద్ధిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగంగా పూర్తవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణసమయంలో ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు ఎదురైనా.. భవిష్యత్తులో గుడివాడ ట్రాఫిక్ సమస్యకు శాశ్వతపరిష్కారంలభించేలాఫ్లైఓవర్లనుఅందుబాటు లోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఎప్పుడు ఎన్నికలు పెట్టినా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి తిరుగులేదు

**- అందుకే గొడ్డలి పార్టీ భయపడుతోంది**
**- మొగల్తూరు ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వాక్యాలు**

మొగల్తూరు సెప్టెంబర్ 01
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఏకగ్రీవం అయితే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వమని గొడ్డలి పార్టీ నాయకుడు చెబుతున్నారు. ఏకగ్రీవాలను ప్రభుత్వాలే ప్రోత్సహించాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ల ఎన్నికను ప్రత్యక్షం చేశాం ఆయారామ్ -గయారామ్ అనే విధానం లేకుండా 5 ఏళ్ల పాటు కొనసాగేలా ఈ నిర్ణయం తీసున్నాం 1996 నుంచి 34 శాతంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లను గొడ్డలి పార్టీ తగ్గించేసింది. మళ్లీ ఆ రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే కోర్టుకు వెళ్లారు. ఓటర్ల రివిజన్ పూర్తయ్యే వరకూ ఎన్నికలకు వెళ్లొద్దని కోర్టుల్లో కేసులు వేశారు ఈ రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరక్కుండా అడ్డుకోవటమే గొడ్డలి పార్టీ ఆలోచన చిత్తు చిత్తుగా ఓడిపోతామనే ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వాలు ఉంటేనే



అభివృద్ధి... అవి లేకపోతే ఎలా.?
ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు స్థానికంగా వార్డు సభ్యులు, సర్పంచులు ఉండాలి అప్పుడే కేంద్రం నుంచి కూడా గ్రామీణ ప్రాంతాలు, స్థానిక సంస్థల అభివృద్ధికి నిధులు వస్తాయి సమాజంలో గొడ్డలి పార్టీ లాంటి కలుషితాన్ని కడిగేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నాను మంచి ఆలోచనలతో పాటు




స్వచ్ఛమైన వాతావరణం ఉండాలి. ఎన్నికల్లో డబ్బులు తీసుకునే కలుషితాన్ని కడిగేయాలి ఎన్నికల్లో డబ్బులు అనే వ్యవహారం ఇక ముగిసిపోవాలి. ఆ కలుషితాన్ని అంతా కలిసి కడిగేద్దాం ప్రజా పాలనలో సాంకేతికతను కూడా వినియోగించాలని ఏఐ ట్యూటర్, ఆరోగ్యం కోసం ఏఐ డాక్టర్ లాంటి వ్యవస్థల్ని అందుబాటులోకి తెస్తున్నాం రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్ లైన్ లో సేవలు అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

# వెల్దుర్తి మండల సమగ్రాభివృద్దే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం..!

**- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన..!**
**- రూ.4.20 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు..!**

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 1:

మాచర్ల నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన వెల్దుర్తి మండల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ చేయమని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. మంగళవారం మండల పరిధిలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఉప్పలపాడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రూ.55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థుల కోసం రూ. 3.15 కోట్లతో





నిర్మించిన వసతి గృహం, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, క్రాఫ్ట్ భవనాలను ప్రారంభించారు. పాఠశాల నందు వసతులను, విద్యార్థులకు అందుతున్న విద్యపై సమీక్షించారు. ఆ తర్వాత మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 55 లక్షలతో నూతనంగా నేర్పించిన ఐటీడీఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా పరిషత్తు హై స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల తాత్కాలిక భవనాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న వసతి గృహ నిర్మాణాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు ఎమ్మెల్యే జూలకంటి ఆధ్వర్యంలో ప్రజలు గజమాలతో బ్రహ్మరథం పట్టారు. డీజే మోతలు, నత్యాలు నడుమ సాదారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కుర్రి శివారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కళ్ళం రామంజి రెడ్డి, ఎంపీపీ సంజీవరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మారికవలస గురుకులాన్ని మరల ప్రారంభం చెయ్యాలి:మాజీ మంత్రి పసుపు లేటి బాల రాజు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేదిసెప్టెంబర్ 1**

అల్లూరి జిల్లా పాడేరు 480 మంది గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?
22 ఏళ్ల చరిత్ర కలిగిన గురుకులాన్ని అర్ధరాత్రి ఖాళీ చేయించడం వెనుక అసలు కుట్ర ఏమిటి?
గిరిజన విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి తరలించిన అధికారులపై SC/ST అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలి
జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర గవర్నర్, జాతీయ/రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకోవాలి
"పాఠశాల మాది హక్కు మాది గిరిజన బిడ్డల భవిష్యత్తు మాది!"

మారికవలసలో 22 సంవత్సరాలుగా గిరిజన విద్యార్థులకు విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలను అకస్మాత్తుగా ఖాళీ చేయించి, అందులో చదువుతున్న సుమారు 480 మంది గిరిజన విద్యార్థులను తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు తరలించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని గిరిజన విద్యార్థుల పట్ల అధికారులు వ్యవహరించిన తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, పిల్లల పట్ల భయాందోళనలు కలిగించే విధంగా వ్యవహరించారా? వారిపై ఒత్తిడి తెచ్చారా? పోలీసులు ఎందుకు రంగంలోకి దిగాల్సి వచ్చింది? అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని
గిరిజన విద్యార్థులను నేరస్తుల్లా ఎందుకు చూశారు? చదువుకుంటున్న గిరిజన విద్యార్థులను బాల నేరస్తుల్లా భావించి భయపెట్టడం, బెదిరించడం, మానసికంగా ఒత్తిడికి గురిచేయడం లేదా ఎలాంటి బలవంతపు చర్యలకు పాల్పడినా అది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం
"చదువుకుంటున్న గిరిజన పిల్లలు ఏమైనా నేరస్తులా? వారిని అర్ధరాత్రి పోలీసుల సమక్షంలో ఎందుకు భయభ్రాంతులకు గురిచేశారు?
తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలను తరలించే అధికారం ఎవరు ఇచ్చారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్న?
విద్యార్థులపై పోలీసులు లేదా అధికారులు అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, విద్యార్థులు, తల్లిదండ్రుల వాంగ్మూలాలను స్వతంత్రంగా నమోదు చేసి, అక్కడి సీసీటీవీ దృశ్యాలు, బస్సుల రికార్డులు, అధికారుల ఆదేశాలు, ఫోన్ కమ్యూనికేషన్ తదితర అంశాలను పరిశీలించాలని
అర్ధరాత్రి తరలింపు వెనుక ఆదేశాలు ఎవరివి?
480 మంది విద్యార్థులను ఒకేసారి తరలించడానికి ఎవరు ఆదేశాలు ఇచ్చారు?
ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా చర్యలు చేపట్టారు?
తల్లిదండ్రులకు ముందుగా ఎందుకు సమాచారం ఇవ్వలేదు?
విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు?
రాత్రివేళల్లోనే తరలించాల్సిన అత్యవసర పరిస్థితి ఏమిటి?
ఈ ప్రశ్నలన్నింటికీ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి
"సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" పేరుతో గురుకులాన్ని ఖాళీ చేయడమేంటి?
గిరిజన విద్యార్థులకు NIT, IIT వంటి ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలకు కోచింగ్ అందించేందుకు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయడం నిజంగా గిరిజన విద్యార్థుల ప్రయోజనం కోసం అయితే స్వాగతిస్తాము
కానీ కొత్త సంస్థకు ప్రత్యేక భూమి, భవనాలు,




నిధులు, మౌలిక వసతులు కల్పించకుండా, 22 ఏళ్లుగా కొనసాగుతున్న గిరిజన గురుకుల పాఠశాలను ఖాళీచేయించిఅదేప్రాంగణాన్నివినియోగించాలనుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం వెల్లడించాలి
'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, నిధుల మంజూరు, భూమి కేటాయింపు, భవన నిర్మాణ ప్రణాళిక, విద్యార్థుల సంఖ్య, కోచింగ్ విధానం తదితర వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని
గిరిజనుల విద్యా హక్కుపై దాడిని సహించం
మారికవలస గురుకులం కేవలం ఒక భవనం కాదని, 22 సంవత్సరాలుగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న విద్యా సంస్థ గా ఉన్న పాఠశాలను బలహీనపరిచి కొత్త సంస్థ ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదు. గిరిజన విద్యార్థులకు మరిన్ని విద్యా అవకాశాలు కల్పించాలి కానీ, ఉన్న అవకాశాలను లాక్కోవద్దు గిరిజన పిల్లల చదువుతో ప్రయోగాలు చేయడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం, తల్లిదండ్రుల హక్కులను పక్కనపెట్టడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.
అధికారులపై SC/ST అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి
గిరిజన విద్యార్థులను కులపరమైన వివక్షకు గురిచేసి, భయపెట్టడం, అవమానించడం, బలవంతంగా తరలించడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడినట్లు విచారణలో తేలితే చట్టప్రకారం బాధ్యులైన అధికారులపై SC/ST (Prevention of Atrocities) Act కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని
విద్యార్థులపై ఎలాంటి శారీరక లేదా మానసిక వేధింపులు జరిగినా వాటిపై స్వతంత్రంగా విచారణ జరపాలని, బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టాలని
జాతీయ మానవ హక్కుల కమిషన్ తక్షణమే స్పందించాలి
480 మంది గిరిజన విద్యార్థుల విషయంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న ఈ వ్యవహారాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) స్వయంగా పరిశీలించాలని

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి.
- జాతీయ ఎస్సీఎస్టీ కమిషన్ ఈ ఘటనపై నివేదిక కోరాలి.
- సంబంధిత రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ విచారణ చేపట్టాలి.
- జిల్లా యంత్రాంగం, గిరిజన సంక్షేమ శాఖ, పోలీసు అధికారుల పాత్రపై స్వతంత్ర విచారణ జరపాలి.
- విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి స్వేచ్ఛగా వాంగ్మూలాలు తీసుకోవాలి.

1. 480 మంది గిరిజన విద్యార్థులను తక్షణమే మారికవలస గురుకుల పాఠశాలకు తిరిగి తీసుకురావాలి.
2. 22 ఏళ్ల చరిత్ర కలిగిన మారికవలస గిరిజన గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించాలి.
3. విద్యార్థులను అర్ధరాత్రి తరలించడానికి ఆదేశాలు ఇచ్చిన అధికారులు ఎవరో వెల్లడించాలి.
4. విద్యార్థుల తరలింపు సమయంలో జరిగిన మొత్తం ఘటనపై స్వతంత్ర, సమగ్ర విచారణ జరపాలి.
5. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసినట్లు లేదా శారీరక/మానసిక వేధింపులకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
6. SC/ST అట్రాసిటీ చట్టం వర్తించే అంశాలు ఉన్నట్లయితే బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేయాలి.
7. విద్యార్థులను తరలించిన సమయంలోని జజుఎ ఫుటేజీ, బస్సుల వివరాలు, అధికారిక ఆదేశాలు, సంబంధిత రికార్డులను భద్రపరచి విచారణలో భాగంగా పరిశీలించాలి.
8. తల్లిదండ్రుల అనుమతి/సమాచారం లేకుండా విద్యార్థులను తరలించిన అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలి.
9. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు సంబంధించిన అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు, నిధులు, భూమి, భవనాల వివరాలను ప్రజల ముందుంచాలి.
10. మారికవలస గురుకులంపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి.
11. విద్యార్థుల భద్రత, విద్యా హక్కులు, తల్లిదండ్రుల హక్కులను పరిరక్షించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.
12. ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి విద్యార్థులు, తల్లిదండ్రులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.

కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి!
"480 మంది గిరిజన పిల్లలు నేరస్తులు కాదుడ వాళ్లు ఈ రాష్ట్ర భవిష్యత్తు!"
"గిరిజన విద్యార్థులను భయపెట్టే అధికారం ఎవరికీ లేదు!"
"22 ఏళ్ల గురుకులాన్ని మూసివేసే హక్కు ఎవరిచ్చారు?"
"సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కావాలంటే కొత్తగా ఏర్పాటు చేయాలి
గిరిజన పిల్లల పాఠశాలను కబ్జా చేసి కాదు!"
"గిరిజన పిల్లల చదువును ఆపొద్దు
గిరిజనుల విద్యా హక్కులను హరించొద్దు
మారికవలస గురుకులాన్ని యథావిధిగా కొనసాగించాలి!"
గిరిజన విద్యార్థుల విద్యా హక్కులను కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతంచేస్తాము అని స్పష్టం ప్రభుత్వం తీరు మారాలి న్యాయం చేయుటకు వెంటనే స్పందించాలని గిరిజన నాయకులప్రజా ప్రతీ నిధులతల్లీ తండ్రుల డిమాండ్.

# దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రి చంద్రబాబు..
# రాష్ట్ర మాజీ డైరెక్టర్.. కొమరా..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 1:**

భారతదేశంలో అన్ని రాష్ట్రాలకు పనిచేసిన ముఖ్యమంత్రులు లందరికీ, ప్రస్తుతం పని చేస్తున్న ముఖ్యమంత్రులు అందరికీ నారా చంద్రబాబు నాయుడు ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి అని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య అభి వర్ణించారు. ముఖ్యమంత్రి గా పనిచేసి 31 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇక్కడ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు మరో 15 ఏళ్లపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగి ఈ రాష్ట్రాన్ని భారతదేశం లోనే ప్రథమ స్థానంలో నిలుపుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పరిపాలన దక్షునిగా ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి దేశంలోని ముఖ్యమంత్రులు అందరికీ మార్గదర్శిగా నారా చంద్రబాబునాయుడు నిలవడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ఆయన అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది ఆమడ దూరంలో నిలిచిపోయిందని, చంద్రబాబు పాలనలో 24 నుండి ఇప్పటివరకు సుమారు 24 లక్షల నూతన పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామికంగా, విద్యాపరంగా, అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది అని అన్నారు. సుమారు 24 లక్షల ఉద్యోగ అవకాశాలు ఈ రాష్ట్రంలో నిరుద్యోగులకు రాన్నున్నాయని రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయమని ఈ ఘనత చంద్రబాబుకు దక్కుతుందని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ సృష్టిస్తున్న అనేక అవరోధాలను ఎదుర్కొంటూ చంద్రబాబు నాయుడు నిష్పాక్షికమైన పారదర్శక పాలన అన్ని వర్గాల ప్రజలకు అందించడం జరుగుతోందని వెంకట నరసయ్య అన్నారు. చంద్రబాబు పాలన మరొక 15 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి అవసరమని, సువర్ణాంధ్రప్రదేశ్ మరో 5 సంవత్సరాల్లో ఆవిష్కారం అవుతుందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ఐటి రంగాన్ని ముందంజలో నిలిపి, ప్రస్తుతం ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సి కి శ్రీకారం చుట్టి భవిష్యత్ తరాలకు ఉజ్వల బాట చేస్తున్న ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది అని అన్నారు. దేశ విదేశాల్లో పరిపాలన అధ్యక్షుడైన చంద్రబాబు నాయుడు కీర్తి గడించిన చంద్రబాబు నాయుడు అందరికీ ఆదర్శంగా నిలిచారని,



ఆయనను అందరూ అనుసరించడం రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేద కుటుంబాలకు ఆసరా పేద కుటుంబాల పెద్దకొడుకులా కూటమి ప్రభుత్వం : కజ్జం సైదయ్య

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 1;**



మాచర్ల పట్టణంలోని 17వ వార్డులో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోలూరి నరసింహారావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులను స్వయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు.
వృద్ధులకు అండగా, వికలాంగులకు భరోసాగా, నిరుపేద కుటుంబాలకు చేయూతగా, ప్రతి ఇంటికి సంక్షేమ వెలుగులు నింపుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం విజయవంతంగా కొనసాగుతోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మరియు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముందుకు దూసుకెళ్తున్నారని వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కూటమి శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పేదల గుండెల్లో నమ్మకండ ఎన్టీఆర్ భరోసా! ప్రతి ఇంటికి సంక్షేమండ కూటమి ప్రభుత్వ సంకల్పం! ప్రజల కోసం ప్రజలతో ప్రజల సంక్షేమం కోసం! పని చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కొప్పుల గోపి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 1;**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 96వ బూత్ లో మంగళవారం జరిగింది. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో4వ వార్డు ఉపాధ్యక్షులు కొప్పుల గోపి సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొని సెప్టెంబర్ నెల తాలూకా పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కొప్పుల గోపి మాట్లాడుతూ..
ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**వైసీపీ దుష్ప్రచారలను తిప్పికొట్టాలి.స్థానిక ఎన్నికల కు సిద్ధం కావాలి.దేశం శ్రేణులకు జిల్లా టీడీపీ సమన్వయ**



**నెల్లూరు, సెప్టెంబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర అధ్యక్షతన నెల్లూరు మాగుంట లే అవుట్ లోని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమమును 98.2% పూర్తిచేసి నెల్లూరు పార్లమెంటు, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమమును మొదటి స్థానంలో నిలిపినందుకు మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది.
రానున్న రెండు నెలలలో మున్సిపల్, ఎంపీటీసీ జడ్పిటిసి , గ్రామ పంచాయతీల ఎన్నికలు రానున్నాయి. ఎన్నికలలో కూటమి పార్టీతో సమన్వయం చేసుకొని కూటమి అభ్యర్థుల విజయానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని, అదే విధముగా ప్రభుత్వ విజయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని స్థానిక ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేయుటకు నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించడం అయినది.
ఉమ్మడి ప్రకాశం జిల్లా, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని 4.47 లక్షల ఎకరాల సాగునీరు, 23 లక్షల మందికి త్రాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను పూర్తిచేసి జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది.
అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడం అయినది.
ఎల్ నినో ప్రభావంతో తగినంత వర్షాలు కురవనందుకు జిల్లాలో సాగునీరు, త్రాగునీరు ఎద్దడి అవకాశం ఉన్నందున, ఈ ఎద్దడిని ఎదుర్కొనేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడం అయినది
రాష్ట్రంలో గత ప్రభుత్వ వారసత్వము వలన వచ్చిన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, వీటన్నింటిని అధిగమించి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అదేవిధంగా విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. అయితే రాష్ట్రంలోని వైసిపి పార్టీ కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయించి టీచర్ పోస్టుల భర్తీని ఆపాలని ఎన్ని కుట్రలు చేసినా, కోర్టులో ఎన్ని కేసులు వేసిన వాటన్నింటినీ అధిగమించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే, అవి భర్తీ చేసిన ఏడాది తర్వాత ఆ నియామకాలలో అక్రమాలు జరిగాయని వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలను సమావేశం ఖండిస్తూ, ఈ విషయంలో వారికి చిత్తశుద్ధి ఉంటే నారా లోకేష్ సవాలును స్వీకరించి జగన్ మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని కోరింది.
స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 2021 వ సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నాటి వైసిపి ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించింది. బీసీల రిజర్వేషన్లను మరల 34 శాతానికి పెంచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సమావేశం కృతజ్ఞతలు తెలియజేసిందనీ తెలిపారు.
ఈ సమావేశం లో రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి , రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు పొంగూరు నారాయణ , నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర, తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ , నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ , గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram